

అశోకా శాండల్ పౌడర్
ఫేస్ టాల్కం - ఆల్ పర్పస్ పౌడర్లు
ఉత్తమమైన ప్రమాణాల చందనముతో తయారు చేయబడినవి. వీటిని ఉపయోగించిన, దినమంతయూ దేహమును చల్లగా నుంచి, చెమట వాసన తొలగించును. మొటిమలు, చెమటకుల్లు, వగైరా చర్మవ్యాధులను నివారించుచేయును.
విజయా కెమికల్స్
మద్రాస్, -7

VISALAANDHRA Phone 5301 ఉదయం ★ ★ Regd No. H 201

విశాలాంధ్ర

702821

సంపుటి 18. సంచిక 166 | విజయవాడ 14—9—1968 శనివారం [6 పేజీలు 12 పై.

కండ్లకు రక్షణ కలిగించి వారి
అందమును ఇనుమడింపచేయును
దర్బార్ కాటుక
(రిజిష్టర్డు)
ఉత్పత్తిదారులు, లాంబర్ & కో., బొంబాయి - 4.
దర్బార్ గంధం. [illegible] తయారుచేయువారు

అత్యవసర సర్వీసుల్లో సమ్మెను నిషేధిస్తూ ఆర్డినెన్సు

'సెప్టెంబరు 19' పోరాటంపై దాడికి వీలుగా నిరంకుశాధికారాలు కైవశం

అనుమానించినవ్యక్తిని వారెంటు లేకుండానే అరెస్టు చేయడానికి పోలీసులకు అధికారాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

అత్యవసర సర్వీసు లన్నింటి లోను సమ్మెలను నిషేధించే నిరంకుశాధికారాన్ని కేంద్ర ప్రభుత్వం నేడు గైకొన్నది.

అటువంటి చట్టవిరుద్ధ సమ్మెలో పాల్గొనే వారిని 6 మాసాలకుపైగా కరాగార శిక్ష, లేదా రు. 200 జరిమాన లేదా రెండింటితోను శిక్షించవచ్చు. సమ్మెకు ప్రోత్సాహమిస్తున్నట్లు అనుమానించిన వ్యక్తిని ఎటువంటి వారెంటులేకుండా అరెస్టుచేసే అధికారం పోలీసు అధికారులకు ఇవ్వబడింది.

ఈ మేరకు ఒక ఆర్డినెన్సుపై భారత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ నేడు సంతకం చేశారు.

1968 అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్సుగా ఈ ఆర్డినెన్సు తక్షణం అమలులోకి వస్తుంది. జమ్మూ-కాశ్మీరుతో సహా మొత్తం దేశానికంతటికీ ఇది వర్తిస్తుంది.

అత్యవసర సర్వీసుల నిర్వహణకు అవసరమైన చర్యలు గైకొనే అవకాశాన్ని ఈ ఆర్డినెన్సు ప్రభుత్వానికి కలిగిస్తుంది.

భారత రాజ్యాంగంలోని 123 ఆర్టికల్ క్రింద ఈ ఆర్డినెన్సు జారీ చేయబడింది.

ఈ ఆర్డినెన్సు ప్రకారం అత్యవసర సర్వీసు క్రిందకు వచ్చేవి:

1. తంతి-తపాలా, టెలిఫోన్ సర్వీసులు.
2. రైల్వే సర్వీసు - భూమి, జలం, గగనమార్గాలద్వారా ప్రయాణీకులను, సరకు చేరవేసే ఇతర రవాణాసర్వీసులు.
3. విమానాశ్రయాల నిర్వహణ లేదా విమానాల నడపటం, బాగుచేయటం, వాటి నిర్వహణ.
4. ఏ రేవులోనైనా సరకుల ఎత్తడం దింపటం, సరుకులను నిల్వ చేయుట.
5. దొంగరవాణా నిరోధనతో కస్టమ్సు క్లియరెన్సు సరుకుల లేదా ప్రయాణీకుల తొలగింపునకు సంబంధించినవి.
6. టంకశాల, సెక్యూరిటీ ప్రెస్‌కు సంబంధించినవి.
7. భారత ప్రభుత్వ రక్షణ వ్యవస్థలోని ఏ సర్వీసైనా.
8. పైన చెప్పిన ఏ క్లాజులో [illegible] పేర్కొనబడిన [illegible] సంబంధించిన ఏ ఇతర సర్వీసు అయినా.
9. చట్టాలు చేయడానికి పార్లమెంటుకు అధికారమున్న వాటికి సంబంధించిన ఇతర సర్వీసులు. వాటి విషయంలో ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా వాటిని అత్యవసర సర్వీసులుగా ప్రకటించవచ్చు.

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఏ అత్యవసర సర్వీసులలోనైనా సమ్మెను నిషేధించాలని ప్రభుత్వం భావిస్తే ప్రభుత్వం ఒక సాధారణ లేదా ప్రత్యేక ఉత్తర్వును జారీ చేయవలసి వుంటుంది.

ఈ ఆర్డినెన్సు క్రింద ప్రభుత్వం 6 మాసాల పాటు అధికారాన్ని వినియోగించుకోవచ్చు. మరో 6 మాసాలు పొడిగించవచ్చు.

చట్టవిరుద్ధ సమ్మెలో పాల్గొనేటటు వ్యక్తిని అనర్హుణ్ణిగా [illegible] ప్రోత్సహించే ఏ వ్యక్తినయినా ఒక సంవత్సరానికి మించని జైలుశిక్ష, రు. 1000 జరిమానా, లేదా రెండింటితోను శిక్షించవచ్చు.

చట్టవిరుద్ధ సమ్మెకు ప్రోత్సాహంగా ధనాన్ని వ్యయపరిచే, లేదా అందజేసే వ్యక్తిని ఒక సంవత్సరానికి మించని జైలు శిక్షతోను లేదా రు. 1000 వరకు జరిమానా లేదా రెండింటితోనూ శిక్షించవచ్చు.

ఈ ఆర్డినెన్సును ఏ విధంగానైనా ఉల్లంఘించినట్లు ఏ వ్యక్తినైనా సహేతుకంగా అనుమానిస్తే ఆ వ్యక్తిని ఎటువంటి వారెంట్ ఇవ్వకుండా అరెస్టుచేసే అధికారాన్ని పోలీసు అధికారులకు ఈ ఆర్డినెన్సు ఇస్తున్నది.

పారిశ్రామిక వివాదాల చట్టం లేదా ఇతర చట్టంలోని నిబంధనలు ఏవిధంగా ఈ ఆర్డినెన్సు విరుద్ధంగా ఉన్నప్పటికీ ఈ ఆర్డినెన్సు, ఉత్తర్వులలోని నిబంధనలు అమలులో వుంటాయి.

కొచ్చిన్‌లో స్త్రీల సమావేశం

[illegible], సెప్టెంబరు 13

జాతీయ స్త్రీ సమాఖ్య సమావేశం వచ్చే అక్టోబరులో కొచిన్‌లో జరుగుతుంది. 1969 లో అఖిలభారత మహాసభ గోవాలో జరుగుతుందని ఇక్కడ తెలియవచ్చింది.

ఢిల్లీ వార్తా పత్రికల ఉద్యోగుల 2 వ దశ నిరశన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

ఢిల్లీ వార్తాపత్రికల ఉద్యోగుల రెండవ దశం 24 గంటలపాటు జరిపే నిరాహార దీక్షను నేడిక్కడ ప్రారంభించింది.

మొదటి దశం నేటి ఉదయం 8 గంటలకు దీక్షను విరమించింది.

వేతనాలబోర్డు అవార్డులను అమలు జరపడానికి నిరశనగా గత 63 రోజులుగా పాటిస్తున్నారు. వారు తలపెడుతున్న సమ్మెకు మద్దతుగా ఢిల్లీ వార్తాపత్రికల ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యాన ఈ నిరశనోద్యమం జరుగుతున్నది.

విదేశీ నూనె కంపెనీలలో రిట్రెంచిమెంటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

విదేశీ నూనె కంపెనీలలో కంప్యూటర్ల ప్రవేశం ఫలితంగా కార్మికులను ఉద్యోగాలనుండి తొలగించినందువలన ఏర్పడిన తీవ్ర పరిస్థితిని నేడిక్కడ కేంద్ర కార్మిక మంత్రిని పెట్రోలియం కార్మికుల జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్. కె. [illegible] నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం కలుసుకొని వివరించింది.

ఈ విషయాన్ని పరిశీలిస్తానని మంత్రి ప్రతినిధి వర్గానికి తెలిపారు.

ఈ సమస్యను మధ్యవర్తిత్వానికి నివేదించాలని ప్రతినిధివర్గం డిమాండు చేసింది.

జపాన్‌లో అమెరికా సేనల తిష్ట

రెండు ప్రభుత్వాల అంగీకారం

టోక్యో, సెప్టెంబరు 13

ప్రాంతంలో భద్రతకోసం జపాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలను అట్టిపెట్టవలసి వుందని అమెరికా, జపాన్‌ల సైనిక అధికారుల సమావేశంలో నిర్ణయించారు.

రెండు ప్రభుత్వాల సైనిక ప్రతినిధులు జరిపిన సమాలోచనల సమావేశాల్లో కుదిరిన ఒప్పందాల్లో ఇది ఒకటని అధికారవర్గాలు చెప్పాయి.

జంటనగరాల్లో కేంద్ర ఉద్యోగుల ప్రదర్శనలు

సెప్టెంబరు 19 సమ్మెలో చేరాలని కృతనిశ్చయం వెల్లడి

హైదరాబాదు, సెప్టెంబరు 13

నేడు రాష్ట్ర రాజధాని నగరంలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల పెద్ద ప్రజా ప్రదర్శనలు రెండుజరిగాయి. సెప్టెంబరు 19 సమ్మెలో చేరాలని ఏకగ్రీవంగా తీర్మానించాయి.

అనుకున్నట్లు కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు పరిపూర్ణ సన్నాహంగా అభివర్ణింపబడిన ఈ రెండు పెద్ద ప్రదర్శనలవల్ల రానున్న కార్యక్రమ ప్రభావాన్ని ముందుగానే నగర ప్రజలు తెలుసుకుంటున్నారు.

సరోజినీదేవి హాలులో జరిగిన సభకు కేంద్ర ప్రభుత్వోద్యోగుల రాష్ట్ర సంయుక్త కార్యాచరణకమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ గొప్ప ప్రదర్శన కేంద్ర ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమని, తన హామీలకే ద్రోహం చేసిన కేంద్ర ప్రభుత్వ చర్యకు ప్రతిఘటన అని, [illegible] కర్తవ్యం [illegible] అని శ్రీ రెడ్డి హెచ్చరించారు.

అంతకు ముందు 29 యూనియన్లకు చెందిన వేలాది కేంద్ర ప్రభుత్వోద్యోగులు రాజధాని నగర వీధులలో ప్రదర్శన జరిపారు. అనంతరం [illegible] నినాదాలిచ్చారు.

ఆఫీసు సూపరింటెండెంట్ మొదలు సాధారణ తరగతి ఉద్యోగుల వరకు తమ కృత్రిమ అధికార భేదాలు మరచి, అపూర్వమైన సమైక్యతను [illegible] ప్రదర్శనలో పాల్గొన్నారు. తమ కోర్కెల సాధనకై కృతనిశ్చయంతో [illegible] చెందిన వదనాలతో సముద్రపు కెరటాలా వస్తున్నారని ప్రదర్శనను గాంచిన ప్రజలు అభివర్ణిస్తున్నారు.

నగర చివరిభాగమైన [illegible]లోని అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నుండి, సర్వే, ఆహార కార్పొరేషన్ ఉద్యోగులు, [illegible], పోస్టుమెన్, పోస్టుమాస్టర్, టెలిఫోన్ ఆపరేటర్లు తదితర వేలాది ఉద్యోగులు అనేక చిన్న చిన్న ప్రదర్శనలుగా బయలుదేరారు. ఆ చిన్న ప్రదర్శనలన్నీ రెండు పెద్ద ప్రదర్శనలుగా చేరాయి. తరువాత ఒక ప్రదర్శన సరోజినీదేవి హాలులోనూ రెండవది సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరి అక్కడ సభలు జరిపాయి.

గోవా శాసనసభ సమావేశం

పణజి, సెప్టెంబరు 13

గోవా శాసనసభ వర్షాకాల సమావేశం సెప్టెంబరు 18 నుంచి ప్రారంభ మౌతుంది. ఈ సమావేశం ఐదు రోజులు జరుగుతుందని భావించ బడుతున్నది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు సంఘీభావం ప్రకటించండి

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ మహాసభ పిలుపు

హైదరాబాద్, సెప్టెంబరు 13

27 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగుల పోరాటానికి సంఘీభావంగా ఆర్. టి. సి. కార్మికులు ఊరేగింపులు, సభలు జరపాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ 13 వ మహాసభ నేడు పిలుపు నిచ్చింది.

మహాసభలో నేడు ఒక తీర్మానంలో కేంద్ర ఉద్యోగుల డిమాండ్లు వేతనంతో డి.ఏ.ని కలిపివేయడం, తదితరాలు సాధారణమైనవి న్యాయమైనవి. 15వ భారత కార్మిక మహాసభల నిర్ణయాలకు అనుగుణ్యమైన వేతన నిర్ణయం కోరబడింది.

అవసరాల ప్రాతిపదికపై కనీసవేతన సమస్యను మధ్యవర్తిత్వ తీర్పుకు వదలటానికి ప్రభుత్వ తిరస్కారంపట్ల తీర్మానం తన విచారాన్ని వ్యక్తపరచింది.

ఈ విధానం సంయుక్త సంప్రదింపుల యంత్రాంగం ఏర్పాటుకు [illegible] విరుద్ధం. ప్రభుత్వ విధానం దృష్ట్యా [illegible] సమ్మె వ్యక్తపరచటం తప్ప ఉద్యోగులకు అన్యథా మార్గంలేదు.

ఇప్పటికైనా మించిపోలేదు గనుక ప్రభుత్వం ఉద్యోగుల ప్రతినిధులతో డిమాండ్లను గూర్చి శాంతియుతమైన సంప్రదింపులను జరపవచ్చును అని నేటి ఉదయం [illegible] ప్రతిపాదించిన తీర్మానం పేర్కొన్నది.

ఈ తీర్మానాన్ని మహాసభ హాలు దద్దరిల్లే హర్షధ్వానాల మధ్య "జిందాబాద్" అనే నినాదాలతో మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

అనంతరం మహాసభ వివిధ సమస్యలను గూర్చి చర్చించుటకు ఎనిమిది కమిషన్లుగా విడిపోయింది.

కమిషన్ రిపోర్టులు, నిబంధనలు సబ్జెక్ట్సు కమిటీచే పరిశీలింపబడతాయి.

జనాభా ప్రాతిపదికపై 60% కేంద్ర సాయం

జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే సహాయాన్ని జనాభా ప్రాతిపదికపై ఇప్పుడిస్తున్నట్లు 70 శాతం గాక 60 శాతం ఇవ్వాలని జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘం నేడిక్కడ నిశ్చయించింది.

అఖిలభారత సగటు ఆదాయం కన్నా తక్కువ తలసరి ఆదాయమున్న ఆరు రాష్ట్రాలకు 10 శాతం కేంద్ర సహాయాన్ని ఇవ్వాలనియూ నిశ్చయించింది. ఆ రాష్ట్రాలు బీహార్, కేరళ, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్.

తలసరి సగటు ఆదాయానికి [illegible] 3 సంవత్సరాలలో సగటున వసూళ్ల మేరకు ఇరిగేషన్ విద్యుత్ పథకాల [illegible] ఆ యా రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక సమస్యలదృష్ట్యా మిగిలిన 10 శాతం కేంద్ర సహాయం ఇవ్వబడుతుంది.

నేటి సమావేశానికి ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ అధ్యక్షత వహించారు.

వెనుకబడిన రాష్ట్రాలకు అధిక సహాయానికై డిమాండ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1[illegible]

చతుర్థ ప్రణాళికలో కేంద్ర సహాయం పంపిణీ ప్రాతిపదిక విషయమై నేడిక్కడ జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘ సమావేశం

(మిగతా 2 వ పేజీలో)




ఈ తార ఎవరో చెప్పగలరా? చిత్రం చూసి చెప్పండి... సుజాతాఫిలిమ్స్
డొక్కలు పొడుస్తా!
నేనంటే నేనే
విజయఢంకా మ్రోగిస్తోంది!


నేను నవమన్మథుడ్ని- ఒక్కసారి తలెత్తి చూడు శిష్యురాలా
ఈ గురు-శిష్యులను
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
బంగారు గాజులు
దర్శకత్వం: సి.యస్. రావు
నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి
అబ్బ మీరు గుమ్మగా ఉన్నారు మాస్టారు!
నీవు గుమ్మగా ఉన్నావు శిష్యురాలా
నేడే చూడండి!
ప్రేక్షకులను అపరిమితంగా ఆకర్షిస్తున్న మహోజ్వల సాంఘిక చిత్రం
ఆంధ్ర-నైజాం-లక్ష్మీ
సీడెడ్-జయలక్ష్మి

బెండపూడి హత్యకేసు

డిఫెన్సు వాదన ప్రారంభం: ప్రాసిక్యూషన్ వాదన పూర్తి

రాజమండ్రి, సెప్టెంబరు 12

బెండపూడి సర్పంచ్ హత్యకేసు విచారణ సందర్భంగా తూర్పుగోదావరి ప్రిన్సిపల్ సెషన్సు జడ్జికోర్టులో నేడు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. వి. రమణయ్య నిన్నటి తన వాదనను కొనసాగిస్తూ ఈ విధంగా అన్నారు:

ప్రాసిక్యూషన్ సాక్ష్యమంతా హెచ్చుగా పరిస్థితుల ప్రాతిపదికపై ఏర్పడినదయినప్పటికీ ముద్దాయిలంతా ఒకచోటగాని లేక రెండుచోట్ల గుంపులుగాగాని కూడి ఈనేరం చేయాలని నిర్ణయించుకున్నారని నేను అనుమానంలేకుండా నిశ్చయంగా చెప్పగలను.

కెమికల్ ఎగ్జామినేషన్ డైరెక్టరు, అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్లు అనుమానమన్నది లేకుండా "అప్పారావు మృతి విద్యుద్ఘాతంవల్ల జరగటం అసంభవ"మని చెప్పారు.

డాక్టర్లు అంతిమ రిపోర్టులోనూ, తన సాక్ష్యంలోనుకూడా "అప్పారావు మృతి గొంతు నొక్కివేయటంవల్లా, ఊపిరి తిరక్కుండా గొంతువలవటంవల్లా సంభవించింది" అని చెప్పారు. గొంతునొక్కిందుకు మెత్తని వస్తువు వాడినట్లయితే అనంతరం అతడి గొంతుమీద ఆ విధమైన గుర్తులేమీ కన్పించవని డాక్టరు చెప్పారు.

మద్రాసులో విద్యుద్ఘాతంవల్ల మరణించిన 24 శవాలను పరీక్షించగా అలాటి శవం గుండెలో రక్తం గూడుకట్టి ఉన్నదన్న విషయాన్ని ప్రాసిక్యూటర్ తన వాదనలో అంగీకరిస్తూ, అయితే అప్పారావు శవంలో గుండె ఖాళీగా ఉందని చెప్పారు.

అప్పారావు వంటి ఆరోగ్యవంతుడైన దృఢమైన ఆజానుబాహువును ఆ విధంగా చేసేందుకు నలుగురైదుగురు వ్యక్తులైనా అవసరమై ఉంటారు.

అప్పారావు వంటి స్థాయిగల మనిషి తన ఇంటినుండి నాలుగైదు ఫర్లాంగుల దూరంలో ఉన్న అత్తగారి ఇంటికి ఒక లుంగీతోను తువ్వాలతోను ఎన్నటికీ రాడు.

1 వ 2 వ ముద్దాయిల ఇంటిలోని వారు 3 వ 5 వ ముద్దాయిలతో సహా ఇతరులు ఘోరంగా హత్య చేసిన అనంతరం అప్పారావు దుస్తులు మార్చివేయబడ్డాయి అని ప్రాసిక్యూషన్ వారు అన్నారు.

3వ 5వ ముద్దాయిలు ఒప్పుకుంటూ ఇచ్చిన వాఙ్మూలం విధానంలో తేడావున్నప్పటికీ వారు ఒకే భాషలో ఒకేదాన్ని వ్యక్తపరిచారు. అప్పారావు హత్యకు సంబంధించిన వస్తువులు దొరికిన అనంతరం వారు ఇచ్చిన వాఙ్మూలాలు తుడిచివేయబడరానివి.

బెండపూడిలో [illegible] ముద్దాయిలను పోలీసులు చిత్రహింస పెట్టడం సాధ్యం కాదు. ఎందుకంటే ఆ ప్రాంతంచుట్టూ ఇళ్ళున్నాయి. అదీగాక ఆ ప్రాంతం కొంగర మంగాయమ్మ ఇంటికి రెండు ఫర్లాంగుల దూరంలో మాత్రం ఉన్నది. ఆమె పోలీసులపై ఎట్టిచర్యలయినా తీసుకోగలిగే సత్తురాలు.

స్పెషల్ ప్రాసిక్యూటర్ తన వాదనను ముగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

ఇది పూర్తిగా 4 వ ముద్దాయి ముఖ్య వ్యక్తులు. ఏకోద్దేశంతో మరి ఇద్దరు ముగ్గురు వ్యక్తులు చేసిన హత్య. ఇది సాక్ష్యం మూలంగాను తన్ను ఒప్పుకుంటూ ఇచ్చిన వాఙ్మూలాల మూలంగాను తేటతెల్లమైంది, అని ప్రాసిక్యూటర్ అన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదన ముగిసిన అనంతరం డిఫెన్సు లాయరు ఆర్. వెంకటేశ్వరరావు ముద్దాయిల పక్షాన వాదిస్తూ ప్రాసిక్యూషన్ వాదానికి ప్రాతిపదిక లేదనీ, అవన్నీ అబద్ధమనీ అన్నారు. సి. బి. సి. ఐ. డి అధికారులకు ఛార్జిషీటును ఇవ్వటానికి దాదాపుగా రెండు నెలల 10 రోజులు పట్టిందని, వారు ముందు అనుకొన్న ప్రకారం 74 మంది సాక్షులకు 51 మందిసాక్షులను మాత్రమే ప్రాసిక్యూషన్ విచారించిందని తెలిపారు. ఆ విధంగా ఎందుకు జరిగిందని ఆయన ప్రశ్నించారు. ఆరవ ముద్దాయి ఒక్కరే మాత్రం వెంటనే లాభంపొందేవారు కారనీ, అప్పారావు తల్లి, అతడి కుమార్తెలిద్దరూ కూడా దీనిమూలంగా సమానంగా లాభంపొందే వారేనన్నారు. అప్పారావుకు అతడి భార్య బుల్లెమ్మ (8 వ ముద్దాయి)కూ నడుమ గాని, ఒకటవ రెండవ ముద్దాయిలకూ అప్పారావుకూ నడుమగాని ఏవిధమైన తగాదాలు లేవు.

1952 లో రిజిష్టర్ నోటీసులు ఒకరికొకరు ఇచ్చుకోవటం అనేది ఆ కాలంలో రెండు కుటుంబాల మధ్య తాత్కాలికంగా యేర్పడినది మాత్రమే.

1937 లో అప్పారావు బుల్లెమ్మల వివాహం సందర్భంగా కట్నం విషయంలో కూడ ఎట్టి తగాదా లేదు.

పంటలు దెబ్బతినటం మూలంగా మంగాయమ్మ కుటుంబంయొక్క పటిష్ఠ ఆర్థిక పరిస్థితులు తలక్రిందులు కాలేదు. వారికి బాగా ఆస్తి ఉన్నందున 24 వేల రూపాయల అప్పులంటే వారికేమీ లెక్కలోనిదికాదు.

అప్పారావు బుల్లెమ్మపట్ల ఎప్పుడూ ప్రేమగా ఉండేవాడు. మిర్జ చినవీరన్నకు తన తలిదండ్రులు [illegible] ప్రోనోటులపై బుల్లెమ్మ సంతకం పెట్టడానికి కారణం తన తల్లిదండ్రుల ఆస్తికి వారసురాలు తనే కావటం వల్లనే నన్నారు.

సమితిలో మంగాయమ్మకు ఏ సంబంధము లేదనీ సమితి హెడ్ క్వార్టర్లను బెండపూడిలో నెలకొల్పేందుకు ఆమె ఎప్పుడూ డబ్బు ఖర్చుపెట్టలేదనీ డిఫెన్సువారు వాదించారు. డిఫెన్సువారు తమ వాదనను రేపు కూడా కొనసాగిస్తారు.

రాజ్ దూత్ మోటారు సైకిల్ స్కీమ్
నెల 1 కి 252 చొప్పున 17 నెలలు కట్టవలెను
ముందుగా సైకిలు వలయువారు రు. 1250/- కట్టవలయును.
అదృష్టవంతులకు తక్కువ వాయిదాలలోనే లభించును.
కొద్దిమందికి మాత్రమే యీ అవకాశము కలదు.
వివరములకు:
వై. పుల్లారావు,
గీతా మోటార్ ఫైనాన్స్ కార్పొరేషన్,
ఫోన్ నెం. 206, పాలకొల్లు, (ప. గో.)

వర్తమాన పరిణామాలకు మార్గదర్శిని

వర్తమాన వైరుధ్యాలు, చోదక శక్తులు
పేజీలు : 36 వెల : 0-20
★
చరిత్ర నేర్పిన గుణపాఠాలు
పేజీలు : 44 వెల : 0-20
★
మార్క్సిజం - లెనినిజం - కమ్యూనిస్టుపార్టీ ఐక్యత
పేజీలు : 25 వెల : 0-40
★
పోస్టేజి అదనం: ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు, హైదరాబాద్
ADMARK

ఇరాన్ లో తిరిగి భూకంపం

టెహరాన్, సెప్టెంబరు 12

ఇరాన్ లోని టెహరాన్ కు తూర్పుగా 300 కిలోమీటర్ల దూరమున దామఘన్ అనే పట్టణంలో సంభవించిన భూకంపం మూలంగా నేడు పలువురు వ్యక్తులు గాయపడ్డారు.

40 వేల మంది జనాభాగల ఈపట్టణంలో పెక్కు భవనాలు దెబ్బతిన్నాయి. ప్రజలు [illegible] రోడ్లమీదకు పరుగులు తీశారు. ఆగష్టు 31 సెప్టెంబరు 1 వ తేదీలలో భూకంపం సంభవించిన ఖొరాసన్ ప్రాంతంలో గత రాత్రి తిరిగి భూకంపం సంభవించింది. టోర్బాత్, హెదారాక్ లో పెక్కు గృహాలు నాశనమయ్యాయి.

ఒర్దాంద్ ప్రాంతానికి దక్షిణంగా 35 కిలోమీటర్లలో అఫ్ఘన్ సరిహద్దులలోని గ్రామాలలోకూడా గృహాలు నాశనమైనాయి. నిన్నరాత్రి సంభవించిన భూకంపమూలంగా ఎవరూ మరణించలేదని తొలివార్తలు తెలిపాయి.

సెప్టెంబరు 17 న అవిశ్వాస తీర్మానంపై చర్చ

మధ్యప్రదేశ్ స్పీకర్ ప్రకటన

భోపాల్, సెప్టెంబరు 13

మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గంపై కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ డి. పి. మిశ్రా ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చను సెప్టెంబరు 17 న జరపడానికి స్పీకర్ శ్రీ కె. ఎ. పాండే నేడు అనుమతించారు.

కాంగ్రెస్ సభ్యుల సూచనపై రెండు రోజుల చర్చను స్పీకర్ అనుమతించారు. చర్చాకాలాన్ని పొడిగించవలసిన అవసరముంటె తరువాత దాని విషయాన్ని పరిశీలిస్తానని అన్నారు.

రాజస్థాన్ లో నరబలి అత్యంత పైశాచికం

—ప్రధాని ఇందిరాగాంధి ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

రాజస్థాన్ లో ఒక కంట్రాక్టరు చెరువు త్రవ్వకం సందర్భంలో బలిగా 12 సంవత్సరాల బాలుని వధించిన ఘోర దుష్టం ఘటనను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తీవ్రంగా ఖండిస్తూ ఇది "క్రూరమైన పైశాచిక చర్య, అమానుషం, అనాగరికం అయిన చిత్రహింస" అని పేర్కొన్నారు.

శాసనసభలో ఈ విషయమై చర్చ వివరాలను తెలుసుకున్న అనంతరం నిన్న రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియాకు లేఖ వ్రాస్తూ ఈ దుష్టంఘటనను ఖండించేందుకు తగిన పదాలు తనకుతెలియటం లేదని ప్రధాని పేర్కొన్నారు.

దాన్ని సాధారణ నేరంగా పరిగణించరాదని ప్రధాని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలుస్తున్నది.

ఈ నేరాన్ని చేసినవారిని మాత్రమేగాక దాన్ని ఆమోదించిన వారిని ఈ సంఘటనలో ఏ విధంగానైనా పాల్గొన్న వారిని మొత్తం అందరినీ చట్టం ప్రకారం శిక్షించేందుకు రాష్ట్రప్రభుత్వం సత్వర చర్యలు గైకొంటుందన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తపరిచారు.

హతుడైన బాలుని కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియపర్చాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరుతూ తన సానుభూతి సూచకంగా బాలుని తండ్రికి వెయ్యి రూపాయల చెక్కును కూడా ఆమె పంపారు.

కృష్ణాజిల్లాలో 300 చౌకదుకాణాలు

జిల్లా కలెక్టర్ వెల్లడి

బందరు, సెప్టెంబరు 13

కృష్ణా జిల్లాలోని కరువు ప్రాంతాలలో, 300 చౌక దుకాణాలను తెరుస్తామని జిల్లా కలెక్టరు శ్రీ బి. ఎ. రామారావు నిన్న యిక్కడ పత్రికలవారితో అన్నారు.

ఇవిగాక బందరు, విజయవాడ, గుడివాడ పట్టణాలలో వేరే దుకాణాలు తెరుస్తామని అన్నారు. ఈ దుకాణాల్లో కిలో 90 పైసలలోపు ధరకు మంచిరకం బియ్యాన్ని సప్లయి చేస్తామని అన్నారు.

గతనెలలో ఈ జిల్లానుంచి తరుగు జిల్లాలకు 18 వేల టన్నుల బియ్యం వెళ్ళాయని ఈ నెల 15 వేలటన్నులు వెళ్తాయన్నారు. ఇకనుంచి రాష్ట్రంబయటకు ఎగుమతి వుండదని చెప్పారు.

పుష్కరం యాత్రికులకోసం విజయవాడకు 3 వేలటన్నుల బియ్యం 150టన్నుల పంచదార ప్రత్యేకంగా కేటాయించామని అన్నారు.

గమనిక

ఈ రోజు విశాలాంధ్రలోని సంపాదకీయ 3 వ పేజీ 2 వ పంక్తి చివర 'ఎక్కడ్తు' అని వున్నది. దానిని 'రాజ్యాల'గా చదువుకొన గోరుతాం. —సం.

తిండి గింజల సప్లైకై క్షుద్బాధితులయాత్రలు

పొదిలి, ఒంగోలు, నూజివీడు, మానుకోట కేంద్రాల్లో వందలాది ప్రజల ప్రదర్శనలు

నెల్లూరు, సెప్టెంబరు 13

కరువు పనులను, చేపట్టాలని ప్రతి గ్రామంలోను చౌకడిపోలను తెరవాలని కోరుతూ నెల్లూరు జిల్లా పొదిలి తాలూకాలో 3000మంది గుంటూరు జిల్లా ఒంగోలులో 1000 మంది, కృష్ణా జిల్లా నూజివీడుతాలూకాలోనూ, వరంగల్ లో 500 మంది మానుకోట తాలూకాలో 100 మంది వ్యవసాయ కార్మికులు కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన పెద్దఎత్తున ఆకలి యాత్రలు జరిపారు.

నెల్లూరు జిల్లా, పొదిలి తాలూకాలోని 75 గ్రామాలకు చెందిన 3000 మంది వ్యవసాయ కార్మికులు ఈ నెల 10 వ తేదీ పొదిలిలో ఆకలియాత్ర జరిపారు. తాలూకాలోని అన్ని గ్రామాలనుండి వ్యవసాయ కార్మికులు ఆకలియాత్రలో పాల్గొన్నారు. దూర ప్రాంతాలనుండి ఎక్కువ సంఖ్యలో దాదాపు 150మంది స్త్రీలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శకుల తరఫున జిల్లారైతు సంఘ కార్యదర్శి శ్రీ కాశిరెడ్డి తదితరులు, ప్రతి గ్రామంలోను చౌకడిపోలను పెట్టాలని, కరువు పనులు చేపట్టాలని నాగార్జున సాగర్ కాలువ చేపట్టాలని కోరుతూ మెమోరాండంను తహసీల్దారుకు సమర్పించారు.

తాము చేయగలిగినంతవరకు చేస్తూ, సమస్యలపై కలెక్టరుకు వ్రాసి ప్రజల కోర్కెలను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తానని తహసీల్దారు హామీనిచ్చారు.

తాలూకా కరువు పరిస్థితులను గురించి 5500 మంది సంతకాలతో జిల్లా కలెక్టరుకు ఒక మెమోరాండమును 11 వ తేదీన నెల్లూరులో సమర్పించి, రైతులకు వ్యక్తిగత హామీపై పశుగ్రాసం కొనుక్కొనేందుకు రుణాలను ఇవ్వాలని, మోటారు బావులను లోతు చేయాలని కోరారు.

ఒంగోలులో

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకాలోని పలు గ్రామాలనుండి వచ్చిన 1000 మంది వ్యవసాయ కార్మికులు ఒంగోలు పట్టణంలో ఆకలి యాత్ర జరిపారు.

[illegible] ప్రతిగ్రామంలోను చౌకడిపోలను పెట్టాలని, అధికధరలను తగ్గించాలని, కరువు పనులు ప్రారంభించాలని నినాదాలు చేస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు.

ప్రజల తరఫున జిల్లా కమిటీ సభ్యులు శ్రీ నాతాని వెంకటస్వామి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నల్లూరి అంజయ్య, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి ఎన్. సుబ్బారావు, రైతు సంఘం తరపున శ్రీ పున్నెవెంకటేశ్వర్లు, శ్రీరామిరెడ్డి, పట్టణపార్టీ కార్యదర్శి శ్రీ మిరియం వెంకటసుబ్బయ్య, శ్రీ జి.ఎ. యస్. రావులు సబ్ కలెక్టరుకు కోర్కెల మెమోరాండాన్ని సమర్పించారు.

ప్రజల కోర్కెలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే చాలా భాగం పశుగ్రాసం కొనుక్కునేందుకు రైతులకు అప్పులివ్వటం జరిగిందని సబ్ కలెక్టర్ తెలియజేశారు.

తాలూకాలోని కరువు పరిస్థితుల వలన పనులులేక చాలా ఇబ్బందులు పాలవుతున్నారని, ప్రభుత్వం ప్రతిరైతుకు అప్పుగా రు. 150 ఇవ్వాలని కోరుతూ ఈ సందర్భంలో సబ్ కలెక్టర్ ను కోరుతూ ఒంగోలు [illegible] శ్రీ కరవది వెంకటేశ్వర్లు, సబ్.కలెక్టర్ కు మెమోరాండాన్ని అందచేశారు.

నూజివీడులో

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి, వ్యవసాయ కార్మిక సంఘ ఆధ్వర్యాన, నూజివీడు కరువుబాధితుల ప్రదర్శన జరిగింది. ప్రదర్శన ఆర్.డి.వో కార్యాలయం చేరుకుని తాలూకాలో గత రెండు సంవత్సరాలుగా యేర్పడిన కరువు పరిస్థితి ఎడల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, తీవ్రమవుతున్న కరువు దృష్ట్యా ప్రభుత్వం వెంటనే కరువుపనులు ప్రారంభించి, ప్రతి గ్రామంలో చౌకడిపోలను ఏర్పాటు చేసి, నాగార్జునసాగర్ కాలువ పనిని వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రం ఆర్. డి. వో.కు సమర్పించారు.

ప్రదర్శన అనంతరం నూజివీడు పెద్ద బజారు సెంటరులో, జిల్లావ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ బొద్దు దేవసుందరం అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడినప్పటికీ, కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోకుండా ప్రకటనలతో కాలక్షేపం చేస్తున్నాయని, సభలో ప్రసంగిస్తూ, జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు విమర్శించారు. ప్రభుత్వం తన నిర్లక్ష్య వైఖరిని విడనాడకపోతే ఆకలిగొన్న ప్రజలు ప్రభుత్వ గిడ్డంగులను పగలగొట్టి ప్రాణాలను నిలబెట్టుకోవలసి వస్తుందని శ్రీ దాసరి అన్నారు.

ముఖ్యంగా పనులులేక దుర్భరజీవితాన్ని గడుపుతున్న వ్యవసాయకార్మికులకు పనులు కల్పించి, బియ్యం చౌకడిపోలద్వారా ప్రజలకు అందించకపోతే దుర్భర పరిస్థితులు తాలూకాలో యేర్పడగలవని తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ జగన్నాథం అన్నారు. భవిష్యత్తులో నడవబోయే తీవ్ర పోరాటాలకు ప్రజలందరూ సిద్ధంగా వుండాలని ఆయన అన్నారు.

మానుకోటలో

వరంగల్ జిల్లా మానుకోటలో దాదాపు 100 మంది వ్యవసాయ కార్మికులు 10 వ తేదీన ఆకలియాత్ర జరిపారు. ప్రదర్శనకు శాసనసభ్యులు శ్రీ తీగల సత్యనారాయణరావు, రైతుసంఘ నాయకులు శ్రీ కె. గోపాలరావు, శ్రీ యల్. వెంకటనారాయ్య, శ్రీ యం. వెంకటసుబ్బయ్య నాయకత్వం వహించారు.

తాలూకాలో ఏర్పడిన కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, తక్షణమే ప్రతి గ్రామంలోను చౌకడిపోలను, రైతులకు రుణసౌకర్యాలను కలిగించాలని కోరుతూ మెమోరాండాన్ని తహసీల్దారుకు అందచేశారు.

తక్షణమే తగిన చర్యలు తీసుకునేందుకు తాను శాయశక్తులా కృషిచేస్తానని తహసీల్దార్ హామీనిచ్చారు.

బందరులో

బందరులో తాలూకా కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు జరిగిన ఆకలి యాత్రలో 500 మందికి పైగా వ్యవసాయ కార్మికులు, రైతు, చేనేత కార్మికులు తదితర పేద ప్రజానీకం పాల్గొన్నారు.

కిలో బియ్యం 75 పైసలకు అమ్మాలని నినాదాలు చేస్తూ అన్నార్తులు కలెక్టరు కార్యాలయం చేరుకున్నారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ తండ్ర రామలింగయ్య నాయకత్వంలో కమ్యూనిస్టు వ్యవసాయ కార్మిక కార్యకర్తలు కలెక్టరును కలుసుకుని కరువు పరిస్థితిని గూర్చి వివరిస్తూ ఒక మెమొరాండం యిచ్చారు.

పట్టణంలోనూ, ఇతర గ్రామాలలోనూ ఈ నెల 15 తరువాత చౌకదుకాణాలు ప్రారంభించబడగలవని కలెక్టరు వాగ్దానం చేశారు.

కల్యాణదుర్గంలో

కల్యాణదుర్గం, సెప్టెంబరు 12

చిరుగు పాతలతో వున్న గ్రామీణులు, పేద మహిళలూ వెయ్యి మంది, కల్యాణదుర్గం తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ నిన్న సాయంకాలం కల్యాణదుర్గంలో [illegible] ఆకలియాత్ర జరిపారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో, ఎర్రజెండాలు ధరించి వారు [illegible] ధరలకు బియ్యం అమ్మాలని కోరుతూ పట్టణ వీధులలో నినాదాలు ఇస్తూ ఊరేగింపు చేసి, ధర్మవరం రివెన్యూ డివిజనల్ ఆఫీసరు వద్దకు యాత్ర జరిపారు.

ఆహార ధాన్యాల పంపిణీకి అఖిల పక్ష ప్రజా సంఘాలను ఏర్పాటు చేయాలనీ కరువు పనులను కంట్రాక్టర్ల ద్వారాకాక, కార్మికులకే ఇవ్వాలనీ వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం దగ్గరనుండి తగిన నిధులు అందగానే తమ శాయశక్తులా కరువు నివారణకు ప్రయత్నించగలమని అధికారులు వాగ్దానం చేశారు.

కేంద్ర సహాయం

(1 వ పేజీ తరువాయి)

ఆర్థికంగా వెనుకబడిన, పురోగమించిన రాష్ట్రాల మధ్య ఘర్షణ జరిగింది.

ప్రణాళికా సంఘం రూపొందించి కమిటీకి సమర్పించిన ప్రాతిపదికపై చర్చ జరిగింది.

జనాభా ప్రాతిపదికపైఇదివరకున్నట్లు 70 శాతం గాక 55 శాతం సహాయం; తలసరి ఆదాయ ప్రాతిపదికపై 20 శాతం. అదనపు పన్నుల వసూలుకు జరిగే కృషికి 5 శాతం, ప్రత్యేక కార్యక్రమాలకు 20 శాతం సహాయం ఇవ్వాలని ప్రణాళికా సంఘం రూపొందించింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చర్చను ప్రారంభిస్తూ గత మూడు సంవత్సర ప్రణాళికల్లో తమ రాష్ట్రం వ్యవసాయకంగా వృద్ధిచెందినా పారిశ్రామికంగా పురోభివృద్ధి చెందలేదన్నారు. ఆ విషయంలో ముందంజ వేసిన కొన్ని రాష్ట్రాలవలె అభివృద్ధి చెందని రాష్ట్రాలకు అధిక శాతం సహాయాన్ని ఇవ్వాలన్నారు.

మైసూర్, కేరళ, ఒరిస్సా, రాజస్థాన్ ముఖ్యమంత్రులు, ఉత్తరప్రదేశ్ బీహారుల గవర్నర్లు శ్రీ రెడ్డి వాదనను గట్టిగా బలపరిచారు.

తమ స్వయంకృషిద్వారా పురోభివృద్ధి చెందిన రాష్ట్రాలకు ప్రణాళికా సంఘం రూపొందించిన విధానం చేటుకలిగిస్తుందని ఆ తరువాత ప్రణాళికా లక్ష్యాలను నెరవేర్చలేదని, ఆ రాష్ట్రాలను నిందించి ప్రయోజనం లేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ వాదించారు. వెనుకబడిన రాష్ట్రాలపట్ల ప్రత్యేకదృష్టి చూపాలనుటలో విభేదంలేదని అన్నారు. గుజరాత్ ఆర్థిక మంత్రి ఆయనను బలపర్చారు.

కేంద్ర రవాణా మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు చర్చలో పాల్గొంటూ ఒక రాజీ విధానాన్ని సూచించారు. వెనుకబడిన రాష్ట్రాలకు 20 శాతం పన్నుల వసూలుకు 5 శాతం ఉన్న రెండు అంశాలను విలీనం చేసి దానిని సమంగా రెండింటికీ పంచాలన్నారు. అయితే అనేక రాష్ట్రాల ప్రతినిధులు అందుకు అంగీకరించలేదు.

గాడ్గిల్ సూచన

ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ ఉదయం సమావేశాన్ని ముగిస్తూ సభలో అభిప్రాయం క్రింది విధంగా వున్నట్లు చెప్పారు:

60 శాతం కేంద్ర సహాయం జనాభా ప్రాతిపదిక పైన, ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలకు 10 శాతం. పన్నుల వసూలు శక్తి ప్రాతిపదికపై 10 శాతం. ప్రత్యేక కార్యక్రమాలకు 20 శాతం.

డాక్టర్ గాడ్గిల్ అభిప్రాయంతో ఆంధ్ర ముఖ్యమంత్రి ఏకీభవించినట్లు తెలుస్తున్నది. కమిటీ సాయంత్రం సమావేశంలో ఆయన తిరిగి ఈ సమస్యను లేవనెత్త వచ్చునని భావించబడుతున్నది.

నాగాలాండ్, అస్సాం కొండప్రాంతాల మధ్య ప్రణాళిక కేటాయింపుల్లో విస్తృతమైన తేడా పోవాలని, అస్సాంలో కొండ రాష్ట్రాన్ని ఏర్పరచనున్న దృష్ట్యా ప్రత్యేకించి ఇది అవసరమని ఉదయం చర్చల్లో పాల్గొంటూ అస్సాం ఆర్థిక మంత్రి శ్రీ కె. పి. త్రిపాఠి చెప్పారు.

వెనుకబడిన రాష్ట్రాలు, అస్సాం, నాగాలాండ్, జమ్మూ-కాశ్మీర్ వంటి సరిహద్దు రాష్ట్రాల అవసరాలను తొలుత నిర్ణయించడం, మిగతా కేంద్ర సహాయాన్ని అంగీకృత విధానం ప్రాతిపదికన పంపిణీ చేయడం ప్రణాళికా సంఘ ఉద్దేశమని డాక్టరు గాడ్గిల్ చెప్పారు.

సూయజ్ పట్నం నగ ప్రాంతంలో పౌరుల ఖాళీ

జోర్డాన్ పై తిరిగి ఇజ్రాయిల్ దాడి ప్రమాదం

కైరో, సెప్టెంబరు 13

ఇజ్రాయిల్ తమ దేశంపై తిరిగి పెద్ద దాడి జరపవచ్చునని జోర్డాన్ ప్రభుత్వం భావిస్తున్నదని నేడిక్కడ ఈజిప్టు ప్రభుత్వ ఉన్నతాధికారులు అన్నారు. సూయజ్ నగరం నగ ప్రాంతంలో పౌరులు ఖాళీచేస్తున్నారు.

ఇజ్రాయిల్ తిరిగి జోర్డాన్ పై దాడి జరపవచ్చునని వాషింగ్టన్ లోని జోర్డాన్ రాయబార కార్యాలయం అమ్మాన్ కు వర్తమానం పంపింది.

ఇలా వుండగా సూయజ్ నగరం నుండి ప్రజలను ఈజిప్టు అధికారులు ఖాళీచేయిస్తున్నారు.

ప్రస్తుతం 90 కి పైగా సోవియట్ యుద్ధ నౌకలు మధ్యధరా సముద్రంలో వున్నాయి.

ఈజిప్టు అధ్యక్షులు నాజర్ నిన్న రాత్రి పొద్దుపోయేవరకు కాబినెట్ మంత్రులతో చర్చలు జరిపారు;

సూయజ్ కాల్వ ప్రాంతంలో సైనిక పరిస్థితిగురించి ఈజిప్టు రక్షణమంత్రి ఈ సమావేశంలో వివరించారు.

నేపాల్ వ్యాపార అభివృద్ధికి భారత్ హామీ

ఖాట్మండు, సెప్టెంబర్ 12

నేపాల్ లో వాణిజ్యాభివృద్ధిని చేసేందుకు భారతదేశం అన్ని విధాల సహాయపడుతుందని మరొకసారి భారతదేశం హామీ ఇచ్చింది. నేపాల్, భారత్ ల మధ్య వ్యాపారం విషయమై జరుగుతున్న 6 రోజుల చర్చలలో ఈ విషయం పేర్కొన్నట్లు తెలుస్తుంది.

పరిష్కరించలేనటువంటి ఎటువంటి పెద్దసమస్య లేనప్పటికీ, రెండు దేశాలకు లాభకరంగా ఆమోదయోగ్యంగా వుంటే సులభంగా పరిష్కరించుకోవచ్చునని భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ [illegible] నేపాల్ కు హామీ ఇచ్చారు.

నేపాల్ వస్తువులపై భారతదేశంలో ఎటువంటి ఆంక్షలు విధించరాదని నేపాల్ డిమాండ్ చేస్తున్నది, నేపాల్ లో జరిగే వాణిజ్యం[illegible] సుంకం, ఎగుమతులపైన పన్ను వసూలు రద్దు చేయాలని కూడా నేపాల్ డిమాండ్ చేస్తున్నది. నేపాల్ కు ఎగుమతి అయ్యే వస్తువులపై నూతనంగా బెంగాల్ ప్రభుత్వం విధించిన అమ్మకం పన్నును రద్దు చేయాలని నేపాల్ కోరుతుంది. ఇంతవరకు అమ్మకం పన్నుద్వారా వసూలు చేయబడిన దానిని తిరిగి ఇవ్వాలని నేపాల్ కోరింది. కలకత్తా పోర్టు, రైల్వే స్టేషన్ లోను నేపాల్ కు ఎగుమతి చేసే వస్తువులకు ఎక్కువ అవకాశాలను కల్పించాలనికూడ నేపాల్ కోరింది.

నేపాల్ వాణిజ్యం అభివృద్ధి చేసేందుకు భారత దేశం అన్ని విధాల సహాయం చేస్తుందని భారత ప్రతినిధి వర్గం హామి ఇచ్చింది.

రాజధానిలో కేంద్ర ఉద్యోగుల సమ్మె సన్నద్ధత

హైదరాబాదు, సెప్టెంబరు 13

సెప్టెంబరు 19 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెకు సన్నాహక సమావేశాలు నిన్న రెండుజరిగాయి. మధ్యాహ్నం ఏ.జి. కార్యాలయంవద్ద, సాయంత్రం పోస్టుఅండ్ టెలిగ్రాఫ్స్ అకౌంట్స్ ఆడిట్ కార్యాలయం వద్ద రెండు సమావేశాలు జరిగాయి. ఈ రెండింటిలోను కేంద్ర ఉద్యోగుల రాష్ట్ర సంయుక్త కార్యాచరణ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి సమ్మె ఆవశ్యకతను గురించి వివరించారు, ఉద్యోగులు సమ్మెను నూటికి నూరు శాతం దిగ్విజయం చేయాలని తమ సన్నద్ధతను ప్రకటించారు.

ఉద్యమాన్ని తప్పుడు విధానాలతో తొక్కి పట్టేందుకు తన సర్వస్వాన్ని ప్రభుత్వం సమ్మకుండవచ్చు అయితే ఉద్యోగులు ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పగలరని శ్రీ రెడ్డి చెప్పారు.

విజయవాడ ఇన్ కంటాక్స్ ఉద్యోగుల నిర్ణయం

విజయవాడ, సెప్టెంబరు 12

'సెప్టెంబరు 19 సమ్మె'లో చేరాలని నేడిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ ఇన్ కంటాక్సు మూడవతరగతి ఉద్యోగులసంఘ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

రాష్ట్రసంఘ అధ్యక్షుడు శ్రీ పి.సాంబయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వి.వి.కృష్ణమోహన్ లు సమావేశానికి హాజరై కేంద్రప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిగూర్చి వివరించారు.

ఇన్ కంటాక్సు శాఖలో పని విధాన పద్ధతిని ఖండిస్తూ సమావేశం ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది; ఈ చర్యలు యాంత్రీకరణకు దారితీయగలవని తీర్మానం హెచ్చరించింది.

ఆకివీడు తంతి తపాల ఉద్యోగులు

ఆకివీడు, సెప్టెంబరు 12

'సెప్టెంబరు 19' సమ్మెని జయప్రదం చేయాలని నేడిక్కడ స్థానిక తపాల కార్యాలయం సబ్ పోస్టుమాస్టర్ శ్రీ కె.వి.సుబ్బారావు అధ్యక్షతను సమావేశమైన ఆకివీడు తంతి తపాల ఉద్యోగులు నిర్ణయించారు.

భీమవరం కార్యాచరణ సంఘ కార్యదర్శి శ్రీ ఎన్. నాగేశ్వరరావు సెప్టెంబరు 19 సమ్మె ప్రాధాన్యతను వివరించారు. కొన్ని పత్రికలలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని ఆయన హెచ్చరించారు.

గుంటూరు ఉద్యోగుల సన్నాహాలు

గుంటూరు, సెప్టెంబరు 12

'సెప్టెంబరు 19 సమ్మె'కు సన్నాహక పూర్వకంగా గుంటూరులో ఈ నెల 9 న కేంద్ర ప్రభుత్వోద్యోగుల కార్యాచరణ సంఘం ఏర్పడింది. శ్రీ బి. ఎ. రాజ కన్వీనర్ గా ఎన్నుకోబడ్డారు.

శ్రీ ఎ. సుబ్బారెడ్డి అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన ఈ సంఘంలో తంతి, తపాల, రైల్వే ఉద్యోగులు వున్నారు.

గుంటూరు డివిజన్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎష్టాబ్లిష్మెంట్ యూనియన్ 3 వ తరగతి ఉద్యోగులు సమ్మెకు చురుకుగా సన్నాహాలు జరుపుతున్నారు.

శ్రీ టి. ఎ. రావు కన్వీనరుగా శ్రీ బి. విలియమ్స్ అధ్యక్షునిగా గుంటూరులో కార్యాచరణ సంఘం ఏర్పడింది.

ఈ సంఘ డివిజనల్ కార్యదర్శి శ్రీ సోమేశ్వరరావు సమ్మె ప్రాధాన్యతను వివరిస్తూ గుంటూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, పొన్నూరు, రేపల్లె, తెనాలి, చిలకలూరిపేట, నరసరావుపేట, మాచెర్లలలో పర్యటిస్తున్నారు.

మాస్కో ఒప్పందం అమలుకు జెక్ దీక్ష

డ్యూబ్ చెక్ ఉద్ఘాటన

ప్రాగ్, సెప్టెంబరు 12

మాస్కో ఒప్పందాన్ని జెకోస్లొవేకియా తు. చా. తప్పకుండా అచ్చితంగా, చిత్తశుద్ధితో గౌరవప్రదంగా అమలు జరుపుతుందని జెక్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు డ్యూబ్ చెక్ నేడిక్కడ అన్నారు.

ప్రాగ్ లోని ఇంజనీరింగ్ కార్మికుల, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల సభలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు.

ఏదిఏమైనా జనవరికి ముందున్న విధానాలను తిరిగి చేపట్టడం జరగదని స్పష్టం చేశారు.

మాస్కో ఒప్పందంగురించి దేశప్రజలకు వివరించటానికి జెక్ పార్టీ ఆధ్వర్యాన దేశమంతటాబహిరంగసభలు, సమావేశాలు జరుపుతున్నారు. వాటిలో భాగంగానే ప్రాగ్ లో జరిగిన సభలో డ్యూబ్ చెక్ ఈ ఉపన్యాసం చేశారు.

ప్రతి కమ్యూనిస్టుపార్టీకి తన విధానాలను తాను రూపొందించుకొనే హక్కున్నదని చెప్పారు.

నవంబరులో మాస్కోలో జరగవలసివున్న ప్రపంచ కమ్యూనిస్టు మహాసభవల్ల ప్రయోజనం వుండదని, బహుశా నవంబరులో ఆ మహాసభ జరపడం సాధ్యం కాకపోవచ్చునని అన్నారు. జెకోస్లొవేకియా పరిణామాల దృష్ట్యా నవంబరులో జరగటం ఎందుకుకాదని అన్నారు.

మహాసభవల్ల ప్రయోజనం వుంటుందను

(మిగతా 6 వ పేజీలో)

ఇటలీ పార్టీ డిమాండ్

రోమ్, సెప్టెంబరు 12

జెకోస్లొవేకియా నుండి ఆక్రమిత సైన్యాలు వెంటనే వైదొలగాలని, తద్వారా ఆదేశానికి పూర్తిస్వాతంత్ర్యం ఇవ్వాలని ఇటలీ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు లూగీలాంగో కోరారు.

ఇటలీపార్టీ వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లూగీలాంగో మాట్లాడుతూ ప్రస్తుతవున్న యుద్ధ వాతావరణం ఏర్పడకుండా వుండటానికి క్రమిక సైన్యాల ఉపసంహరణ జరగాలని అన్నారు.

జునాగడ్ లో 7 వేలమంది విద్యార్థుల సమ్మె

రాజ్ కోట్, సెప్టెంబరు 12

వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని జునాగడ్ లో స్థాపించాలని ఆపట్టణ విద్యార్థులు చేస్తున్న ఆందోళనను బలపరుస్తూ నేడిక్కడ కళాశాలల విద్యార్థులు 7 వేలమంది సమ్మె చేశారు.

సవరణ

సెప్టెంబరు 19 న జరగనున్న కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె జయప్రదం కొరకు గుంతకల్లో ఏర్పాటుచేసిన సంయుక్త కార్యాచరణ సమితి కార్యదర్శిగా శ్రీ కె. [illegible] ఎన్నుకయ్యారు. కాని సెప్టెంబరు 10వతేదీ విశాలాంధ్రలో శ్రీగోవిందస్వామి కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు పడింది. ఆయన ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర

1968, సెప్టెంబరు 14 శనివారం

జాన్సన్ కపట నాటకం

అమెరికా ఎన్నికలు నవంబరులో జరగనున్నాయి. ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ అమెరికా అధ్యక్షుడు జాన్సన్ యుద్ధోన్మాద విధానం అనాటి కొనాడు అతి వికృతంగా వ్యక్తమౌతున్నది.

వియత్నాంలో జాన్సన్ అనుసరిస్తున్న యుద్ధోన్మాద విధానాలకు అమెరికన్ ప్రజల తీవ్ర వ్యతిరేకత [illegible] నందుకోవడంతో గతిలేక అప్పటికి తలవొగ్గి, తాను తిరిగి అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేసేదిలేదని లోగడ ప్రకటించాడు. కాగా తన విధానమే తన అనంతరం కూడా కొనసాగేందుకు చాటుమాటుగా అనేక ఎత్తులు సాగిస్తూనే ఉన్నాడు.

తన నమ్మినబంటు, ఉపాధ్యక్షుడు అయిన హంఫ్రీని అధ్యక్ష పదవికి ప్రతిపాదించాడు. తనకు బలమైన ప్రత్యర్థి అయిన ఎడ్వర్డు కెనెడీ ఆకస్మికంగా హత్యకు గురయ్యాడు. ఆ హత్య ఎలా జరిగిందో ఇంతవరకూ అంతుచిక్కడంలేదు.

కెన్నడీ హత్యతో డెమొక్రటిక్‌పార్టీలోని జాన్సన్ వ్యతిరేకశక్తులు విస్మయంలో పడ్డాయి. ఈ విస్మయాన్ని వినియోగించుకుని, కెనెడీ అనుచరవర్గం, మెకార్తీవైపు మొగ్గకుండా, ఆ ఉభయులకు గల వైరుధ్యాలను జాన్సన్ ఉపయోగించుకున్నాడు. ఈ లోగా హంఫ్రీ ఎన్నికైతే, వియత్నాంలో తనకంటే కొంచెం మెరుగైన సామరస్యపూర్వక విధానం అవలంబించగలనంటూ, హంఫ్రీచేత ప్రకటనలు చేయించాడు.

ఇన్ని మాయోపాయాలతో ఎట్టకేలకు డెమొక్రటిక్ అభ్యర్థిగా హంఫ్రీ ఎన్నికయ్యాడు. శాంతిని కోరుతూ ప్రదర్శనలు జరిపిన వేలాది అమెరికన్ ప్రజలపై ఒక వైపున పోలీసులను ఉసిగొల్పి, మరొక వైపున హంఫ్రీ ఎన్నికయ్యేట్లు జాన్సన్ చూడగలిగాడు.

ఇపుడు హంఫ్రీ నూటికి నూరుపాళ్ళు తన విధానాన్ని అనుసరించవలసిందే తప్ప, ఒక్క పిసరైనా సడలించటానికి వీలులేదని ఉచ్చు బిగిస్తున్నాడు.

“ఈ సంవత్సరాంతానికి వియత్నాం నుండి అమెరికన్ సైనికులను స్వదేశానికి వచ్చేటట్లు చేయాలి” అని గత సోమవారం, హంఫ్రీ ఒక ప్రసంగం చేయగా, వెన్వెంటనే ‘అది సాధ్యం కాదు.’ అని అధ్యక్షుడు జాన్సన్, విదేశాంగమంత్రి డీన్‌రస్క్ ఒక్కుమ్మడి ప్రకటనలు చేశారు. హంఫ్రీ ప్రకటన ప్రభుత్వ విధానానికి విరుద్ధమని ఖండించారు.

సోవియట్ నాయకులతో చర్చలకై తాను మాస్కోకు వెళ్ళగలనంటూ అంతకుముందు కొన్ని పుకార్లను జాన్సన్ స్వయంగా ప్రచారంలో పెట్టాడు. తీరా ఇపుడు జకోస్లొవేకియాతో ఘటనల పేరుతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు ప్రకటిస్తున్నాడు.

పారిస్ చర్చలు నెలల తరబడి ఎట్టి అభివృద్ధి లేకుండా సాగటానికి కూడా అమెరికా పేచీకోరు వైఖరే కారణం. బేషరతుగాను, సంపూర్తిగాను ఉత్తర వియత్నాంపై బాంబుదాడుల విరమణ ఈ సంభాషణలలో చర్చనీయాంశం. కాగా అందుకు ఏవేవో షరతులు విధిస్తూ చర్చలను నెలల తరబడి అమెరికా సాగదీస్తున్నది.

ఇదంతా తన యుద్ధోన్మాద విధానాన్ని కప్పిపుచ్చుకోవటానికి జాన్సన్ ఆడుతున్న కపటనాటకమే కాని మరొకటికాదు.

కాగా ఇట్టి కుయుక్తులు, కుతంత్రాలేవీకూడా, వియత్నాంలో అమెరికన్ దురాక్రమణ విధానాల ఓటమిని అరికట్టలేవు.

అనుచితం, అవమానకరం

ఏ పార్టీ నాయకుడైనా సరే విదేశాలకు వెళ్ళి ప్రసంగించినప్పుడు, దేశ అంతరంగిక విషయాలపై వ్యాఖ్యలు చెయ్యరాదనేది ఒక సాంప్రదాయం. విదేశాలలో భారతదేశాన్ని గురించిన తప్పుడు అవగాహన రాకుండా ఉండేందుకది ఒక పద్ధతి.

కేంద్ర మంత్రి శ్రీ గోవిందమీనన్, ఐరాస ఉప సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ భారతదేశంలోని కాంగ్రెసేతర ఐక్యసంఘటన ప్రభుత్వాలను నిందించటం, ఈ సాంప్రదాయ దృష్ట్యా, అనుచితమూ, అవమానకరమే కాదు, తీవ్రంగా గర్హనీయం.

ప్రతిపక్షాలకు చెందిన నాయకులు విదేశాలకు వెళ్ళారంటే ఏమి మాట్లాడుతారో అని [illegible], ముందుగానే విధి నిషేధాలు విధించడం కాంగ్రెసు ప్రభుత్వానికి పరిపాటి. అలాంటిది ఐక్య ప్రభుత్వ మంత్రులపై ప్రభుత్వం కనీసం [illegible] విధించకపోగా పూర్తిగా కళ్ళెం వదలినట్లుంది. కాకపోతే, “ఓటర్లను మోసంచేసి ఐక్యసంఘటనలు అధికారంలోకి వచ్చాయని” “మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీలవలె భారత కమ్యూనిస్టులు వ్యవహరిస్తున్నారని” బాధ్యతారహితంగా మాట్లాడటం జరిగి ఉండదు.

భారత దేశంలోని కాంగ్రెసేతర ఐక్యసంఘటనలపై [illegible] తూర్పు యూరప్ దేశాలతో భారత్‌కు గల సత్సంబంధాలకు సైతం శ్రీ మీనన్ ప్రసంగం హానికరం.

ఇట్టి అవమానకర ప్రసంగాలను చేసిన శ్రీ మీనన్‌ను వెంటనే స్వదేశానికి పిలిపించి, ఆయనను [illegible] ప్రధాని ఇందిరాగాంధి కనీస బాధ్యత. ఆ పని ఆమె చేయగలదా?

డ్రైనేజి సెస్సు చట్టంపై హైకోర్టులో రిట్ దాఖలుకు నిర్ణయం

పశ్చిమ గోదావరి జిల్లా డ్రైనేజి సెస్సు వ్యతిరేక సంఘ కార్యవర్గ నిర్ణయం

భీమవరం, సెప్టెంబరు 13

డ్రైనేజి సెస్సు చట్టంపై హైకోర్టులో రిట్ దాఖలు చెయ్యాలనీ, డ్రైనేజి సెస్సు చట్టాన్ని రద్దు చేసుకోవలసిందిగా కోరుటకు పశ్చిమ గోదావరి నుండి ప్రభుత్వం వద్దకు రాయబార వర్గాన్ని పంపాలనీ పశ్చిమ గోదావరి జిల్లా డ్రైనేజి సెస్సు వ్యతిరేక సంఘ కార్య నిర్వాహక వర్గం తీర్మానించింది.

భీమవరంలో సెప్టెంబరు 9 వ తేదీన కార్యనిర్వాహకవర్గ సమావేశం జరిగింది.

సమావేశంలో రైతు సంఘ కమిటీని ఎన్నుకొన్నారు. డ్రైనేజి సెస్సు చట్టంపై హైకోర్టులో రిట్ దాఖలు చెయ్యాలని, దానికి గాను ప్రతి తాలూకా నుండి జిల్లాలో మొత్తం రు. 10 వేలు సేకరించాలని, అట్లాగే డ్రైనేజి సెస్సు చట్టాన్ని రద్దు చేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుటకు గాను జిల్లా అంతటినుండి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని ప్రతినిధి వర్గానికి సహకరించ వలసిందిగా జిల్లాలోని పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, జిల్లాపరిషత్ ఛైర్మన్, శాసనమండలి సభ్యులు బ్లాక్ అధ్యక్షులను అభ్యర్థించుటకు నిర్ణయించారు.

ఈ దిగువ వారితో ఒక సంఘాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ దంతులూరి రామరాజు. ఉపాధ్యక్షులు శ్రీ నెక్కంటి జగన్నాథరావు. శ్రీ కొడూరు వెంకటనర్సింహారావు. పుష్పాల రామ్మూర్తి. పెన్మత్స వెంకట నర్సింహరాజు. చేకూరి వెంకటపతిరాజు. కోశాధికారి శ్రీ ముదుండి సత్యన్నారాయణరాజు. కార్యదర్శిగా శ్రీ వంకా అప్పారావు. సహాయ కార్యదర్శులుగా శ్రీ గంధం గోపాల్‌లాల్. దాదనాల అచ్యుతరాజు, భూపతిరాజు వెంకటరామారావు, మద్దాల వెంకటస్వామి. యాళ్ళబంది పోలిశెట్టి, ఇందుకూరి సుబ్బరాజు, పడుల సంగమేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. 10 వేల రూపాయలను సేకరించుటకు తాలూకాల వారీగా కోటాలను తీసుకొన్నారు.

రాజమండ్రి 26 వ వార్డు కమ్యూనిస్టుశాఖా సమావేశం

రాజమండ్రి, సెప్టెంబరు 12

రాజమండ్రి 26 వ వార్డు కమ్యూనిస్టు శాఖ సమావేశం శ్రీ మీసాల లక్ష్మణస్వామి అధ్యక్షతను సమావేశమైంది.

మొదట శాఖ సభ్యులు బంజారు కనకరాజు అకాలమరణానికి సంతాపాన్ని వెలిబుచ్చి, మౌనంగా నిలబడి జోహారులర్పించారు.

శాఖా కార్యదర్శి శ్రీ [illegible] సూర్యనారాయణ రిపోర్టు పెట్టారు. శ్రీ అంబర్ల సూర్యారావు [illegible] విషయంలో పట్టణ కమ్యూనిస్టు సమితికార్యక్రమాన్ని వివరించారు.

అనంతరం 16 వ తేదీని పట్టణ కమ్యూనిస్టు సమితి [illegible] పెన్షనర్లు [illegible] జరపాలని తీర్మానించారు.

బంజర్లసాగు ద్వారా అధికోత్పత్తి

సత్తెనపల్లి, సెప్టెంబరు 11

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా [illegible] వ్యవసాయ కార్మికుల, బంజరు సాగుదార్ల విస్తృత సమావేశం [illegible] శ్రీ బి. రామసింగు అధ్యక్షతన జరిగింది. సుమారు 100 మంది హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి బి. కృపానందం హాజరై జిల్లా సంఘ నిర్మాణ పరిస్థితులను గురించి, జిల్లాలో బంజరు సాగుదార్ల ఉద్యమాన్ని గురించి వివరించారు.

బంజరు భూములు వెంటనే సాగుచేసి అధిక ఆహారోత్పత్తికి తోడ్పడాలని తద్వారా కరువు కాటకాలను నివారించటానికి కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం తాలూకా సంఘ కన్వీనర్ శ్రీ కోపూరి [illegible] బంజరు సాగుదారులపై గ్రామపెత్తందార్లు సాగిస్తున్న దౌర్జన్యాలను [illegible] సాగుదారులంతా సమైక్యంగా బంజర్లు సాగుచేయాలని, సంఘ సభ్యత్వం చేర్పించి సంఘ నిర్మాణం చేసుకోవాలని జిల్లాలో జరుగుతున్న బంజరు సాగుదార్ల ఉద్యమం మనకు ఆదర్శంగా ఉండాలని వివరించారు.

రేపల్లె తాలూకాలో చౌక డిపోలు

నెలకొల్పాలని కమ్యూనిస్టు సమితి సమావేశంలో డిమాండ్

రేపల్లె, సెప్టెంబరు 13

గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాలో గ్రామగ్రామాన చౌక డిపో నెలకొల్పాలని తాలూకా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం డిమాండు చేసింది.

సమావేశం భట్టిప్రోలులో సెప్టెంబరు 6 వ తేదీ శ్రీ కుక్కల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశములో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ బొద్దు కృపానందం జిల్లా రాజకీయ పరిస్థితిని వివరించారు.

ప్రారంభములో తాలూకా సమితి కార్యదర్శి శ్రీ మేకా రామకోటేశ్వరరావు ఏప్రిల్ నుండి నేటి వరకు జరిగిన కార్యకలాపాలు వివరించారు. అబ్దుల్ [illegible], తులశేశ్వరరెడ్డి, కామనూరు కోటయ్య, వీర వెంకటరామయ్య, [illegible] కృష్ణమూర్తి మొదలైనవారు మాట్లాడారు.

సెప్టెంబరు 21 వ తేదీలోగా వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం పూర్తిచేయాలనీ, డ్రైనేజిసెస్సుమీద కరపత్రాలు పంచి రైతుల సమావేశాలు వేసి వారి అభిప్రాయాలు [illegible] దించాలని నిర్ణయించటమైనది.

సమావేశం ఈ క్రింది తీర్మానాలు ఆమోదించింది.

బంజరు భూములు ఎకరము [illegible] రు 300 లు [illegible] 21 సంవత్సరాలలో తీర్చుకొనే లాగున పట్టాలు ఇవ్వాలనీ. డ్రైనేజిసెస్సు చట్టం ఉపసంహరించుకోవాలనీ. చేనేతవారికి [illegible] చేనేత కార్పొరేషను ఏర్పాటు చేయాలనీ తీర్మానించారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోర్కెలు ఆమోదించాలనీ. రేపల్లె తాలూకాలో ప్రతి గ్రామంలోను చౌకడిపోలు, రేపల్లె పట్టణంలో [illegible] చౌకడిపోలు తెరవాలనీ తీర్మానించారు.

డ్రైనేజి సెస్సు ఉపసంహరణకు డిమాండు

దేవాదాయమంత్రి శ్రీ [illegible] రామలింగరాజు, మత్స్యపరిశ్రమల మంత్రి శ్రీ వేగిళ్ళ సత్యనారాయణ, సహకార శాఖ మంత్రి శ్రీ [illegible]రెడ్డి [illegible] సంకల్పంగా డ్రైనేజి సెస్సు చట్టాన్ని రద్దుచేయవలసిందిగా [illegible] పశ్చిమ గోదావరిజిల్లా రైతాంగం తరపున శ్రీ ముదుండి సత్యనారాయణరాజు సెప్టెంబరు 8 న ఒక మెమోరాండం ఇచ్చారు.

1962 లో విధించిన అధిక పన్నులు, 1968 లో విధించిన డ్రైనేజి సెస్సు, డ్రైనేజి సెస్సు రైతాంగంపై విధించటం అన్యాయమని తెలిపారు. (వి ఎ.)

కరువు పనులు చేపట్టాలి

శృంగవరపుకోట తాలూకా కమ్యూనిస్టు సమితి ఆందోళన

శృంగవరపుకోట, సెప్టెంబరు 13

విశాఖపట్టణం జిల్లా శృంగవరపుకోట తాలూకాలో వ్యవసాయ కార్మికులకు, పేద రైతాంగానికి కరువు పనులు ప్రారంభించాలనీ, గ్రామాలలో చౌక డిపోలు నెలకొల్పాలనీ, తాలూకా కమ్యూనిస్టుసమితి కోరింది.

సమావేశం సెప్టెంబరు 8 వ జరిగింది.

వర్షాభావం కారణంగా శృంగవరపుకోట తాలూకాలో కరువు పరిస్థితులు ఏర్పడినాయనీ నిత్య జీవితావసర వస్తువుల ధరలు అందుబాటులో లేకుండా పెరిగి పోయాయనీ తెలియజేసింది.

తాలూకాలోని బంజర్లు [illegible] పంపకం చేయాలనీ వ్యవసాయ కార్మికులకు న్యాయం చేకూర్చాలని. వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు [illegible] చేయాలనీ డిమాండ్ చేశారు. తాలూకా వ్యవసాయ కార్మికసంఘ మహాసభ జరపాలని నిర్ణయించారు.

ఆదర్శ ఉపాధ్యాయుడు శ్రీ కొడాలి సుబ్బారావు

రాష్ట్రపతి బహుమతి గ్రహీత

ఈ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయుల్లో రాష్ట్రపతి బహుమతి [illegible] ఇద్దరిలోనూ కృష్ణాజిల్లా అట్కూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కొడాలి వెంకట సుబ్బారావు ఒకరు. వీరు విద్యారంగమునకు జీవితము అంకితము చేసి సత్ఫలితములను సాధించిన ఆదర్శ ఉపాధ్యాయులు.



శ్రీ సుబ్బారావు గారి చిత్రం.

కృష్ణాజిల్లా అట్కూరులో ఉన్నత పాఠశాల [illegible] శ్రీ సుబ్బారావు [illegible] పాఠశాల [illegible]

నాయుడు వలెనో పై వీరు కాకి [illegible]

శ్రీ [illegible] ఉపాధ్యాయ వృత్తి స్వీకరించారు. [illegible]

శ్రీ సుబ్బారావు [illegible] మంచి మాటలతో, [illegible]

డిపాజిటు చేయించి పాఠశాల ప్రారంభమునకు ఎంతో దోహదం చేశారు, పాఠశాల పురోభివృద్ధికి, శ్రీ సుబ్బారావు అవసరమని గుర్తించిన గ్రామ పెద్దలు వీరిని గ్రామ పాఠశాలకు బదిలీ చేయించుకొన్నారు. [illegible] శ్రీ సుబ్బారావు దృఢ సంకల్పముతో [illegible] కార్యం సాధించారు.

శ్రీ సుబ్బారావుగారు [illegible] ఉదారముగా ఇచ్చి [illegible] జరిగేటట్లు చూశారు. [illegible] గ్రంథములిచ్చి పాఠశాలలో గ్రంథాలయ స్థాపనకు పునాది వేశారు.

విరాళముల నేకరించి [illegible] సమకూర్చారు.

[illegible] విద్యార్థి [illegible] శ్రీ సుబ్బారావు [illegible]

[illegible] శ్రీ సుబ్బారావు గారు స్వయముగా [illegible]

విద్యా రంగములో శ్రీ సుబ్బారావుగారి [illegible] ఉపాధ్యాయ [illegible]

“తిలక్ లేఖలు” ఆవిష్కరణ మహోత్సవం

కాకినాడ, సెప్టెంబరు 13

శ్రీ దేవరకొండ బాలగంగాధరతిలక్ తన మిత్రులకు వ్రాసిన లేఖలు “తిలక్ లేఖలు” పేరున తిలక్ సాహితీ సరోవరం తరఫున వారి కాకినాడలో సెప్టెంబరు 1 న ఆవిష్కరింపబడినవి. ఆవిష్కరణసభకు శ్రీ వేదుల శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షత వహించారు. వారు శ్రీ తిలక్‌తో తమకుగల పరిచయమును పురస్కరించుకొని వారి అకాలమరణమునకు సంతాపము వెలిబుచ్చారు. “శ్రీ శ్రీ తరువాత తిలక్ [illegible]” నేటి కీర్తిమంతుడని [illegible] ఆంధ్రభాషా సారస్వతమునకు [illegible] ఈ లేఖా ప్రక్రియ, ఆంధ్ర భాషా సారస్వతమునకు [illegible] ప్రక్రియ అని వర్ణించారు. ఈ గ్రంథ సంకలనం [illegible] గురించిన వివరణను [illegible].

తరువాత శ్రీ యం. వి. శాస్త్రి “తిలక్ లేఖలు” ఆవిష్కరణ చేశారు. తిలక్ లేఖలపై [illegible] సభలో హర్షధ్వానాలు చెలరేగినవి.

పిదప శ్రీ ఎ. సోమసుందర్ “తిలక్ లేఖలు” విషయమై ప్రస్తావించుచూ “పెళ్ళి చేసి చూడు, ఇల్లుకట్టిచూడు” అనే సామెత వలెనే, ఈ రోజులలో “అచ్చువేసిచూడు, అమ్మిచూడు” అనే సమస్య ఎదురౌతుందని “తిలక్” లేఖలు గ్రంథం అచ్చువేయించి వెలువరించుటలో తిలక్ సాహితీ సరోవర వర్గం వారు (ఋణము) చాలా [illegible] పాఠకులకు ‘తిలక్ లేఖలు’ అందజేయుట ఎంతో ముదావహమని అన్నారు.

తరువాత శ్రీ జానకి జాని తిలక్ రచనా విశేషములను సంగ్రహంగా పేర్కొన్నారు.

తిలక్ సాహిత్య సరోవర అధ్యక్షులు శ్రీ పోతాప్రగడ శ్రీరామారావు, ఉపాధ్యక్షులు శ్రీ సారంగు నరసింహారావు పంపిన సందేశములు సభలో చదువబడినవి.

తిలక్ సాహిత్య సరోవర కార్యదర్శి శ్రీమతి మోగంటి మాణిక్యాంబాదేవి వందన సమర్పణచేస్తూ “తిలక్ లేఖలు” ప్రచురణ విషయంలో తమ సాధకబాధకాల్ని పేర్కొంటూ కాకినాడలోగల సాహితీ మిత్రులలో [illegible] ఈ సభ యింత బ్రహ్మాండముగా జరిగినదనిచెప్పి అభివందనలు తెలిపారు.

డాక్టర్ రాజారావు వర్ధంతి

[illegible], సెప్టెంబరు 13

స్థానిక భారతి నాట్యమండలి, ప్రజానాట్యమండలుల ఆధ్వర్యాన డాక్టర్ రాజారావు వర్ధంతి [illegible] జరిగింది. సభా వేదికకు డాక్టర్ శేషగిరిరావు అధ్యక్షత వహించారు.

ప్రముఖులు కన్నాటి లక్ష్మీనరసయ్య, పోతిన [illegible], ఎ. వి. ఏకేశ్వరరావు, కొమ్మరాజు హనుమంతరావు, [illegible] కృష్ణమూర్తి, కె. వి. అప్పారావు, [illegible] నారాయణరావు, డాక్టర్ నిరంజనరావు ప్రభృతులు డాక్టర్ రాజారావు ప్రతిభను ప్రశంసించారు. శ్రద్ధాంజలి ఘటించారు.

త్వరలో భారతి నాట్యమండలి సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

వినుకొండ బ్లాకులో జీతాలు లేని టీచర్లు

వినుకొండ, సెప్టెంబరు 13

గుంటూరు జిల్లా వినుకొండ బ్లాకులో ఉపాధ్యాయులకు కరువు రోజులలో యింత వరకు జీతాలు యివ్వలేదు. అందుకు కారణం బి. డి. ఓ. సెలవులో వున్నందున బిల్లులు మార్చుకొనిరమ్మని ఒక [illegible] గుంటూరునుండి వారంరోజులైనను ఆయన రాగానే యిస్తానని [illegible] అధికారి చెప్పుచుంటున్నారు.

క్షామ పీడితులకు రుణాల మంజూరులో ముఠాతత్వం

ఖమ్మంజిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గ దురంతం

ఖమ్మం, సెప్టెంబరు 13

కరువు పీడిత ప్రాంతాల రైతాంగానికి అప్పులు, తదితర సౌకర్యాలు యిచ్చి ఆదుకుంటామని ఒక వైపున ప్రభుత్వం హామీలు యిస్తుండగా ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గం తమ ముఠా వారికి మాత్రమే అప్పులు యిస్తూ, రైతాంగాన్ని బాధలకు గురిచేస్తున్నది అంతేగాక, ప్రభుత్వ ప్రకటనలను ఆచరణలో బూటకమని తేలుతున్నది.

ఖమ్మంజిల్లా కేంద్ర సహకారబ్యాంకు పాలకవర్గం అధికార కాంగ్రెస్‌వారి ఆధీనంలో వున్నది. దానికి అధ్యక్షులుగా శాసనసభ్యులు శ్రీ దుగ్గినేని వెంకయ్య ఎన్నికయ్యారు. వీరు వచ్చినప్పటినుండి బ్యాంకును తమ ముఠా ప్రాబల్యంకోసమే వినియోగించుకుంటున్నారు. ఫలితంగా యీ సహకార సంస్థ [illegible] అనేక మంది రైతులు అప్పులందక పోతున్నారు.

అధికార ముఠా వారికే అప్పులు

ఖమ్మం తాలూకా నాగులవంచ గ్రామ వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన ఘటనను పరిశీలిస్తే జిల్లా కేంద్ర బ్యాంకు పరిపాలన ఎలా సాగుతుందో విశదమౌతుంది.

ఈ గ్రామ సొసైటీలో 100 మంది సభ్యులు వుంటారు. వారిలో నుండి అప్పు కోరుతు దరఖాస్తులు పెట్టుకున్న 61 మంది సభ్యులకు స్వల్పకాల అప్పుల క్రింద మొత్తం 47145 రూపాయలు అప్పు యివ్వవలసిందిగాకోరగా [illegible] గ్రామ సహకార సంఘానికి యివ్వకుండా, జిల్లాబ్యాంకు పాలకులు 61 మంది సభ్యులలోను 33 మంది తమ అనుయాయులకుమాత్రమే 27 వేలు యిచ్చారు.

ఇంకాను అర్హులు మిగతా 25 మందికి రావల్సిన 20 వేల రూపాయలను త్రొక్కిపట్టి, వారికి ఏవోలేనిపోని కారణాలను చూపుతూ కాలయాపన చేస్తున్నారు. వారి అనుయాయులకు [illegible] మిగతా వారిని బ్యాంకు చుట్టూ త్రిప్పుతున్నారు.

[illegible] అర్హులైన అప్పు యివ్వకుండా [illegible] అన్యాయమని స్థానిక సహకార సంఘ సభ్యులు, పాలకవర్గం 1968 జూలై 28 న జిల్లా కోఆపరేటివ్ అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ అధికారులు [illegible].

ఇటీవల జరిగిన కోఆపరేటివ్ ఎన్నికలలో అధికార కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు చేశారనే దురుద్దేశంతోనే ఇలాంటి వివక్షను ప్రదర్శించుచున్నారని ఆ గ్రామ సొసైటీ పాలకవర్గ సభ్యులు చెప్పుచున్నారు.

సెప్టెంబరు 19 సమ్మెను బలపరచ వలసిందిగా విజ్ఞప్తి

[illegible], సెప్టెంబరు 13

కృష్ణాజిల్లా [illegible] సెప్టెంబరు 11 వ తేదీన శ్రీ రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన తంతి తపాలా ఉద్యోగుల సమావేశం జరిగింది.

సెప్టెంబరు 19 వ తేదీకి కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెకు [illegible] కార్యదర్శి శ్రీ ఎ. [illegible] మూర్తి, [illegible] శ్రీ రాధాకృష్ణమూర్తి, [illegible] ప్రసంగించారు.

సెప్టెంబరు 19 సమ్మె జయప్రదానికై

విజ్ఞప్తి

[illegible] సమావేశం జరిగింది. [illegible] అధ్యక్షత వహించారు.

సెప్టెంబరు 19 న జరిగే కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను [illegible]

సెప్టెంబరు 19 న [illegible] జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కోహిమా, సెప్టెంబరు 11

ఇక్కడకు 41 కి॥ మీ॥ దూరంలో [illegible]

ప్రమాదం వలన మరొక 7 గురు [illegible] గాయపడ్డారు. [illegible]

నాగార్జునసాగర్ ఉద్యోగుల సంఘ వార్షిక సభ

విజయపురి, సెప్టెంబరు 13

నాగార్జున సాగర్ నాల్గవ తరగతి ప్రభుత్వోద్యోగుల సంఘ మహాసభ ఆగస్టు 25 న హిల్‌కాలనీ హైస్కూలు ఆవరణలో జరిగింది. ఈ సభకు కుడి, ఎడమ కాలువలు, డామ్ ఏరియాలోని అన్నిడివిజన్లకు చెందిన 150 మంది ప్రతినిధులు హాజరైనారు.

ఈ సంఘ స్థాపకులు, మాజీఅధ్యక్షులైన శ్రీరాం కనకయ్య అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి షేక్ అబుల్ సత్తార్ సంఘం కార్యకలాపాలపై నివేదిక ప్రవేశ పెట్టారు. శ్రీయుతులు బి. బంగయ్య, కె. నర్సారెడ్డి, మండా సత్యలింగంగార్లు ప్రసంగించారు. సంఘ జమాఖర్చు లెక్కలు ఆమోదించిన అనంతరం, ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ మండా సత్యలింగం. ఉపాధ్యక్షులు: శ్రీ జోగా కృష్ణమూర్తి, శ్రీ షేక్ హుస్సేన్. ప్రధాన కార్యదర్శి, శ్రీ కె బాలరెడ్డి, సహాయ కార్యదర్శులు: శ్రీ ఎ. అరవిందం. శ్రీ పి. హరికృష్ణ, కోశాధికారి: శ్రీ జి. యస్. శంకర్. ఆఫీస్ కార్యదర్శి: శ్రీ కె. నరసారెడ్డిగార్లు.

భీమవరంలో రష్యన్ భాషాబోధన

భీమవరం, సెప్టెంబరు 13

భీమవరం శ్రీవాసవిపురంలోని [illegible] కళాశాలలో సెప్టెంబరు 9 వ తేదీన రష్యన్ భాషను బోధించుటకు ఉపాధ్యాయుని నియమించారు. ఆ సందర్భంలో శ్రీ పెన్మెత్స విశ్వనాథశర్మ అధ్యక్షత వహించారు. డాక్టర్ [illegible] (డి. యస్. ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్) ప్రారంభోపన్యాసం చేసినారు. శ్రీ అప్పలరాజు వందన సమర్పణ చేశారు. రష్యన్ భాషను బోధించే ఉపాధ్యాయుని పేరు శ్రీ గోపాల్‌నందన్ ప్రసాద్. (వి. వి.)

హాస్టళ్లు లేక వెనుకబడిన కులాల విద్యార్థుల అగచాట్లు

నల్లగొండ, సెప్టెంబరు 13

నల్లగొండ నగరంలో వెనుకబడిన కులాల విద్యార్థులు [illegible] లేనందున తీవ్రమైన అగచాట్లు పడుతున్నారు. ఇంతకు ముందు ఇక్కడ కాస్మోపాలిటన్ హాస్టలు ఒకటుండేది. కాని దాని నిర్వాహకవర్గం, [illegible] ఫలితంగా 100 మంది హైస్కూలు విద్యార్థులు రోడ్ల మీద తిరగాల్సివచ్చింది.

నగరంలో చదువుతున్న వెనుకబడిన విద్యార్థుల స్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయి. స్థానికంగా ఉన్న డాక్టర్ అంబేద్కర్ మెమోరియల్ హాస్టల్లో వెనుకబడిన కులాల విద్యార్థులకు కేటాయించబడిన 10 సీట్లు గత రెండు సంవత్సరాల క్రితమే పూర్తి అయినవి. క్రొత్తగా రెండు సంవత్సరములనుండి ఎవ్వరినీ చేర్చుకోవటంలేదు. [illegible] హైస్కూలు విద్యాభ్యాసం పూర్తి చేసుకొని, కళాశాలలో చదువుతు హాస్టలుకు దరఖాస్తులు పెట్టుకున్న విద్యార్థులు 50 మంది ఉన్నారు. వీరిగాక అదనంగా 21 మంది [illegible] విద్యార్థులు ఉన్నారు. ఈ విద్యార్థుల్లో చాలా మంది హాస్టల్లో సీట్లు [illegible] కాలేజి ఫీజులకై అనేకమంది దాతలను [illegible] కళాశాలలో చేరినారు. ఇన్ని బాధలుపడి కళాశాలలో చేరినప్పటికీ వారికి కనీసం హాస్టలు వసతి లేకుండా [illegible] పరిస్థితి ఏర్పడింది. అటు ఉద్యోగాలు దొరకక, ఇటు చదువుకొనే ఆర్థిక స్తోమత లేక రోడ్లపైన [illegible] జీవితాలను [illegible] పరిస్థితి వచ్చింది. కావున వెంటనే ప్రభుత్వం వెనుకబడిన కులాల విద్యార్థుల వసతికై ఒక హాస్టలు స్థాపించి, అందు 100 మంది హైస్కూలు విద్యార్థులను, 50 మంది కళాశాల విద్యార్థులను చేర్చుకోవాలని [illegible] విద్యార్థి ఫెడరేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నది.

రేడియో

ఆదివారం సెప్టెంబరు 15
శక 1890 ॥ భాద్రపద 24

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, [illegible]: ప్రసార విశేషాలు: 6.10 భక్తిరంజని - ముకుందమాల: 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 పొలం పనులు: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ. [illegible]: 7.30 అమరవాణి. సంస్కృత కార్యక్రమం: 7.45 హిందీ పాఠము: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 బొమ్మరిల్లు 9.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 రంగవల్లి: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.

3.00 'హిమశిఖరం' - నాటిక: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 గ్రాం. వా: 6.15 అల్లూరి సీతారామరాజు చరిత్ర - బుర్రకథ: 6.45 వెలుగుబాట: 7.00 తె. వా: 7.15 పంట సీమలు - కర్షక వసుధ 2 వ భాగం: 7.45 వనిత వినోదిని - [illegible]: 8.00 రాష్ట్రాభివృద్ధి కార్యక్రమము: 8.15 రానున్న పరిణామాలు - సాంఘిక వ్యాస ప్రసంగము: 8.30 ఎన్. సి. హెచ్. కృష్ణమాచార్యులు - వయొలిన్: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లమున: 10.00 ఎన్. సి. హెచ్. కృష్ణమాచార్యులు వయొలిన్: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం, మంగళధ్వని - కార్యక్రమవివరణ: 6.40 ఆం. వా: 6.45 భక్తిరంజని - రామాష్టకం: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 అమరవాణి - సంస్కృత కార్యక్రమము: 7.45 స్తుతిమాల: 7.50 సూక్తి ముక్తావళి: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 మంగా సావిత్రి: 9.00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

12.20 కార్మికుల కార్యక్రమం: 1.00 రంగవల్లి: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - చిత్రసీమ: 2.15 బాలవినోదం: 3.00 'హిమశిఖరం' - నాటిక: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 గ్రాం. వా: 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్-బి నుండి మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 వ్యవసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట: 7.30 చిత్రసీమ: 7.45 ఆంధ్రలో అటవీ సంపద - బొగ్గు, నారాయణ ప్రసంగం: 8.00 రాష్ట్రాభివృద్ధికార్యక్రమం 8.15 ఈ మాసపు పాట: 8.20 నగరవాణి: 8.30 మీరు కోరినపాటలు: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లమున: 10.30 ఆం. వా: 10.35 హిం. వా: 10.40 జన గణ మన - ప్రసారసమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)
సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు
శనివారముల మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5.55 నుండి రా॥ 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 చిత్రపట్ సే: 2.10 ఉ. వా: 2.20 సుగమ్ సంగీత్: 2.30 బచ్చోం కేలియే: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 7.30 పత్రం: 8.00 పాశ్చాత్య సంగీతం: 8.30 బిస్మిల్లా ఖాన్ బృందము: 9.00 చిత్ర పట్ సే: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మ. (1420 కిలో సై.)

ఉదయం: 6.57 వందేమాతరం, మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 అంజలి గీతం: 7.30 చిత్రగానం: 8.00 ఆం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 రెండు నాటికలు - ఈ ఇల్లు అమ్మబడును - దాసీ కన్య: 3.00 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
[సా॥ 5.30 నుండి 6.05 వరకు
60.93 మీటర్లపై గూడా]

సాయంత్రము: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ [illegible]: 7.00 తె. వా: 7.15 మెల్లిశై - కమలా చంద్రబాబు, వి. గోపాలం: 7.30 గీత మాలిక: 8.00 వి. కె. రాజలక్ష్మి - గాత్రం: 8.30 ఆంగ్ల ప్రసంగాలు: 8.45 ఇతర ప్రాంత సంగీతము: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లమున: 10.00 పాశ్చాత్య సంగీతము: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

నిరశనదీక్షకు ఉపాధ్యాయ కౌన్సిల్ నిర్ణయం

మంగళగిరి సమితి పాలకవర్గ కక్షసాధింపు చర్యలకు నిరసనగా

మంగళగిరి, సెప్టెంబరు 12

గుంటూరుజిల్లా మంగళగిరి సమితి పాలకులు ప్రాథమికోపాధ్యాయ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు 28 మంది ఉపాధ్యాయ కార్యకర్తలను సంవత్సరం మధ్యంలో మారుమూల గ్రామాలకు బదిలీ చేసినందుకు నిరసనగా నిరశన వ్రతం ప్రారంభించాలని ఉపాధ్యాయ కౌన్సిల్ తీర్మానించింది.

మంగళగిరి సమితి ప్రాథమికోపాధ్యాయ యూనియన్ కౌన్సిల్ సమావేశం సెప్టెంబర్ 7 న శ్రీ వి. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ పి. కోటేశ్వరరావు కార్యకలాపాల సమీక్ష అనంతరం ఈ దిగువ తీర్మానం ఆమోదించబడింది.

మంగళగిరి పంచాయతీసమితి అధ్యక్షులు బి. డి. వో. ఇ. వో.లు ఏకపక్ష ఉపాధ్యాయ సంఘ ముఖ్య కార్యకర్తలపై కక్షసాధింపు దృష్టితో 23 మంది ఉపాధ్యాయులను గ్రామాలకు సంవత్సరం మధ్యలో బదిలీలు చేసి ఉపాధ్యాయులలో తీరని అసంతోషం, భయం కల్పించి ఉపాధ్యాయుల పిల్లల విద్యాభివృద్ధికి ఆటంకం కలిగే విధంగానూ యూనియను విచ్ఛిన్నానికి పూనుకొన్నందుకు నిరసించుచున్నది. ఈ బదిలీల రద్దు కొరకు అనేక పర్యాయాలు బి.డి.వో. వద్దకు సమితి అధ్యక్షుని వద్దకు రాయబారం పెట్టినా ప్రయోజనం కల్పించలేకపోయినందున ఈ అక్రమాన్ని ఎదుర్కొనుటకు గత్యంతరం లేక నిరాహార వ్రతం చేయుటానికి ఏకగ్రీవంగా తీర్మానించటం జరిగింది. నిరాహారవ్రతానికి తేదీ నిర్ణయించుటకు, నిరాహారవ్రత కార్యక్రమం నిర్వహించుటకు సబ్ కమిటీకి అధికారం యిస్తూ తీర్మానించారు.

ఉపాధ్యాయ కౌన్సిల్ ఆఫీసు బేరర్లను ఎన్నుకోవటం అవసరం అని భావించి శ్రీ [illegible] కృష్ణారావును సహాయ కార్యదర్శిగాను శ్రీ ఆర్. ఏకాంబరేశ్వరునిని ఉపాధ్యక్షునిగాను, శ్రీ యమ్. యస్. శాస్త్రిని సబ్ కమిటీ సభ్యునిగాను కోఆప్ట్ చేసుకొనుచూ, ఏకగ్రీవంగా తీర్మానించారు.

బండ్లమూడి మోహన్ అనే ఉపాధ్యాయునికి 1958 సంనుండి సెలక్షన్ గ్రేడు వేతనం ఇవ్వక యుండటంవలన ఆ ఉపాధ్యాయుడు అనేక బాధలు పడుతున్నారు. వెంటనే సర్వీసు రిజిస్టర్ తెప్పించి వేతనం నిర్ణయించి ఆ ఉపాధ్యాయునికి న్యాయం కలిగించవలసిందిగా విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులైన శ్రీయుతులు విజయరామరాజు, నాగముని, నాగేశ్వరరావులపై శ్రీ శింగరాజు రామకృష్ణయ్య పక్షం తీసుకొన్న క్రమశిక్షణా చర్యలను రద్దుపర్చాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు. (ఏ. వి.)

హైదరాబాదులో తెలుగు నాటికల పోటీలు

హైదరాబాద్, సెప్టెంబరు 11

స్థానిక అకౌంటెంటు జనరల్ కార్యాలయ తెలుగు నాటక సమితి నాటికల పోటీలు ప్రదేశ్ అకౌంటెంటు జనరల్ శ్రీ టి. రంగాచారి అధ్యక్షతన ఆగస్టు 29, 30 తేదీలలో రవీంద్ర భారతిలో జరిగాయి. సినీ నటుడు శ్రీ అమరనాథ్ పోటీలను ప్రారంభించారు. ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ముఖ్య అతిథిగా వచ్చారు.

మొదటిరోజు నాలుగు, రెండోరోజు [illegible] నాటికలు ప్రదర్శింపబడ్డాయి.

రెండోరోజు కార్యక్రమానికి [illegible] నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతి ప్రదానం చేశారు.

డాక్టర్ అయ్యగారి వీరభద్రరావు, డాక్టర్ పోణంగి శ్రీరామ అప్పారావు పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ జొన్నలగడ్డ నాగేశ్వరరావు వందన సమర్పణతో పోటీలు ముగిశాయి.

రెండు రెళ్ళు ఆరు, తారాబలం నాటికలు ప్రథమ, ద్వితీయ బహుమతులు, ఉత్తమ నటుడుగా శ్రీ ఎస్.ఎస్. ఆర్. కె. కోటేశ్వరరావు (తారాబలం)కు. ద్వితీయ ఉత్తమ నటుడుగా శ్రీ పి. వి. సుబ్బారావు (రెండు రెళ్ళు ఆరు)కు, ఉత్తమ హాస్య నటుడుగా శ్రీ పుచ్చలపాటి రామచంద్రరావు (తారాబలం)కు ఉత్తమ దర్శకులుగా శ్రీ ఎస్. ఎస్. రామచంద్రరావు. (దాహం తీరింది), ఉత్తమ నటి శ్రీమతి వి. మీనాకుమారి (దాహం తీరింది) ఉత్తమ రచన శ్రీ [illegible] వెంకటేశ్వరరావు (తారాబలం)కు. ఇవిగాక ప్రతి నాటికలోను ఉత్తమ కళాకారునికి బహుమతులిచ్చారు.

శ్రీ యస్. యస్. ఆర్. కె. కోటేశ్వరరావు (తారాబలం) తి. రాఘవ (దొంగాటకం) ఎస్. హెచ్. వాంఛితేర్ ([illegible]), ఎ. ఆర్. శ్రీహరి ([illegible]), ఎ. వి. సుబ్బారావు (రెండురెళ్ళు ఆరు). నర్తకీమణులు. ఏక వ్యాపారి నాటికకూ ప్రత్యేక బహుమతులు యివ్వబడ్డాయి.

ఎండ్రిన్ త్రాగి యువకుని మృతి

భీమవరం, సెప్టెంబరు 12

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరంతాలూకా కొమరాడలో సెప్టెంబరు 4 వ తేదీన పుండరుల్లి ప్రసాదరావు అనే 30 సంవత్సరాల యువకుడు ఎండ్రిన్ త్రాగి మరణించాడు.

ఇటీవల భీమవరం, పట్టణంలోనూ, తాలూకాలోను నేరాలు, హత్యలు, ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయి సారాకొట్లు, జూదగృహాలు, వ్యభిచారం విపరీతంగా పెరిగిపోయింది.

ప్రభుత్వం కఠినంగా ఈ అన్యాయాలను అరికట్టవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. (వి.వి.)

కరీంనగర్ జిల్లా సాహిత్య సభలు

కరీంనగర్, సెప్టెంబరు 12

స్థానిక సారస్వత జ్యోతి మిత్రమండలి ఆధ్వర్యాన కరీంనగర జిల్లా ప్రథమ సాహిత్య సభలు సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు శ్రీ పి. నారాయణరావు అధ్యక్షతన సెప్టెంబరు 2 న జరిగాయి. సభలను ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రారంభించారు. సారస్వత జ్యోతి మిత్ర మండలి నిర్వహిస్తున్న సాహిత్యకృషికి అన్ని విధాల సహకారం లభిస్తుందని మంత్రి హామీ యిచ్చారు.

సారస్వత జ్యోతి లిఖిత పత్రికను మంత్రి ఆవిష్కరించారు. అందులోని రచయితలను, కళాకారులను అభినందించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ వి. జగపతిరావు మంత్రికి, సభికులకు, స్వాగతం చెప్పి, మంత్రికి స్వాగత పత్రం యిచ్చారు.

సారస్వతజ్యోతి 15 సంవత్సరాలుగా చేసిన సారస్వత సేవను ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వెంకట రామారావు వివరించారు.

ప్రముఖ సాహితీవేత్త శ్రీ వటికొంగ రామయ్య "హృదయ నాదం" అనే ఖండ కావ్యాన్ని, శ్రీ కె. కొమరయ్య వ్రాసిన 'పల్లె బతుకు' అను నాటికను మంత్రి ఆవిష్కరించారు. కృతి కర్త బి. వెంకట రామారావును నూతన వస్త్రములతో సన్మానించారు.

ప్రముఖ విద్యావేత్తలు, రచయితలు అయిన శ్రీ వెంకటనారాయణరావు, శ్రీ అంబటిరెడ్డి, శ్రీ పి. సుబ్బారాయుడు, శ్రీ లక్ష్మీకాంత మోహన్, శ్రీ కపిల లక్ష్మీనరసయ్య, శ్రీ శేషు నారాయణస్వామి, శ్రీ బండపల్లి లక్ష్మీరంగమ్మ, శ్రీ కన్నెకంటి లక్ష్మణరావు, పోతుకూచి సాంబశివరావు ప్రభృతులను పూలదండలు వేసి సన్మానించారు.

శ్రీయుతులు ఎ. నారాయణరావు, మాజీ శాసనసభ్యులు శ్రీ రాంగోపాల్‌రెడ్డి, ఆహ్వాన [illegible] శ్రీ బండపల్లి లక్ష్మీరంగం, శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ, ఎ. వి. జగపతిరావు ప్రభృతులు ప్రసంగించిన అనంతరం ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ [illegible] వందన సమర్పణ చేశారు.

రామకృష్ణకవికి వీడ్కోలు

కాకినాడ, సెప్టెంబరు 12

సుప్రసిద్ధకవి శ్రీ మిరియాల రామకృష్ణకు బదిలీ అయిన సందర్భంగా స్థానిక వివేకవాణి ప్రచారసంఘ అధ్యక్షులైన శ్రీ సోమసుందర్ అధ్యక్షతన వీడ్కోలు సభ జరిగింది.

శ్రీయుతులు జ్ఞానానందకవి, మిస్ అనంత పద్మనాభశాస్త్రి, సోమసుందర్, మారెళ్ళ కేశవరావు, చైతన్య, వై. వి. యస్. కృష్ణంరాజు, బి. రామారావు, ఎస్. సుబ్బారావు ప్రభృతులు రామకృష్ణ కవితా రీతులను ప్రశంసించారు. శ్రీ అల్లంరాజు సత్యనారాయణరావు అల్పాహార విందు చేశారు. రామకృష్ణ మిత్రులకు కృతజ్ఞత తెలిపారు.

ఏలూరు రిక్షా కార్మిక సంఘంచే కలెక్టర్‌కు మెమోరాండం

ఏలూరు, సెప్టెంబరు 12

పట్టణ రిక్షా కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ పూతి అప్పలస్వామి కార్యదర్శి శ్రీ యస్. యస్. రాఘ్ నాయకత్వాన రిక్షా కార్మికులు జిల్లా కలెక్టరు కార్యాలయానికి వెళ్ళి జిల్లా రెవెన్యూ ఆఫీసర్‌కు రిక్షా కార్మికుల సమస్యల విజ్ఞప్తి పత్రం అందజేశారు.

రిక్షా స్టాండ్లు సక్రమంగా అందేటట్లు ఏర్పాట్లు చేయాలని, రిక్షా కార్మిక ప్రతినిధిని కౌన్సిల్లో నియమించాలని, రిక్షాల సంఖ్య పెరిగినందున రిక్షా స్టాండులను కూడా పెంచాలని ఇతర ప్రధానమైన కోర్కెలను ఆ మెమోరాండంలో పొందుపరిచారు.

రెవెన్యూ ఆఫీసరు సాధ్యమైనంత త్వరలో కార్మికుల కోర్కెలను పరిశీలించి తగు విధంగా పరిష్కరించగలమని హామీ ఇచ్చారు. (పి. వి.)

ఆళ్ళగడ్డలో మోటారు కార్మిక యూనియన్ స్థాపన

శ్రీ బాల సుబ్బయ్య అధ్యక్షులుగా ఎన్నిక

ఆళ్ళగడ్డ, సెప్టెంబరు 12

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డలో సెప్టెంబరు 7 న మోటారు రవాణా కార్మికులు దాదాపు 80 మంది సమావేశమయ్యారు. సభకు జనాబ్ షఫీను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. కడపజిల్లా మోటారు రవాణా కార్మికసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఎ. సుబ్బన్న కార్మికుల సాధకబాధకాలను గురించి వివరించారు.

ఆంధ్రరాష్ట్ర మోటారు రవాణా కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డి సంఘ ఆవశ్యకత, కార్మికుల హక్కులను గురించి వివరించారు. ఇటీవల కడపలో కార్మికులు వారి న్యాయమైన హక్కుల కోసం జరిపిన పోరాటం, దానివల్ల సాధించిన విజయాలను తెలిపారు. పోరాటంలో తమ సంపూర్ణ అండదండలుంటాయని హామీయిచ్చారు. అనంతరం కమిటీకి ఈ క్రింది సభ్యులను ఏకగ్రీవంగా సభ ఎన్నుకున్నది.

అధ్యక్షులు టి. బాలసుబ్బయ్య (వంటాయిలీ ఉపాధ్యక్షులు), ఉపాధ్యక్షులు షరీఫ్ సాహెబ్. కార్యదర్శి వి. యస్. నర్సయ్య, కోశాధికారి యం. రామసుబ్బారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎ. జమున్నా, యం. స్వామినాథం, యస్. దస్తగిరి, బి. సుబ్బారాయుడు. [illegible] మిగతా స్థానాలకు కో ఆప్ట్ చేసుకొనుటకు కమిటీకి అధికారమిస్తూ తీర్మానించడమైనది.

కర్నూల్ తాలూకా ఓర్వకల్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు రత్నస్వామికి శిక్ష

ఓర్వకల్ సబ్ఇన్‌స్పెక్టరు రత్నస్వామి గారిపై [illegible] ఐ. పి. సి. సెక్షన్ 501 క్రింద కర్నూల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో దావావేయటం, విచారణ పూర్తికావటం జరిగింది.

ముద్దాయి ఫిర్యాదిపై వేసిన నిందాపూర్వకమైన ప్రకటనలో సత్యము లేదనియూ, అది కేవలము ముద్దాయి అక్రమంగా [illegible] ఒక వ్యక్తి [illegible] చేసాడని కక్షతో చేయబడినదని ఫిర్యాది తరఫున వాదన జరిగింది. ముద్దాయి నేరం చేయలేదని వాదించుకున్నారు, కోర్టువారు ఫిర్యాది వాదనను అంగీకరించి దఫా సెక్షన్ 502 క్రింద ముద్దాయికి శిక్ష విధించారు.

ముద్దాయి పై ఇలాంటివి మరోరెండు కేసులు హైకోర్టు విచారణలో వున్నాయి.

కె. సి. కెనాల్ క్రింద పెనాల్టీలు విధింపు రద్దు పర్చాలని కమ్యూనిస్టు సమితి డిమాండ్

ఆళ్ళగడ్డ తాలూకా కమ్యూనిస్టుసమితి సమావేశం సెప్టెంబరు 7 న ఆళ్ళగడ్డలో జరిగింది. తాలూకాలోని కరువు పరిస్థితి. కె.సి. కెనాల్ క్రింద భూములపై పెనాల్టీ విధింపు స్థితిని చర్చించారు క్రింది తీర్మానం ఆమోదించారు.

తాలూకాలో 60 ఏండ్ల ముందు ఏ సంవత్సరంలో ఇంత దీర్ఘకాలంగా వర్షాభావం ఏర్పడలేదు. ఇప్పటి తాలూకాలో వేసిన ముందు పైర్లు, వర్షాభావం వల్ల (ముదురు అయిన) పూర్తిగా దెబ్బతినిపోయింది.

చెరువులు నీటిపారుదల దాదాపు 6 వేల యకరాలలో నాటు వేయలేదు. కె. సి. కెనాల్ క్రింద 17 లాకు నుండి (ఎర్రగుంటనుండి) 27 వ లాకు వరకు కె.సి. కెనాలు నీటిపారకం లేక నాట్లు దెబ్బతిని పోయాయి. ఇక 24 వ లాకునుండి పూర్తిగా నాశనమైనవి. ఈ విధంగా నష్టమైన పంటల విస్తీర్ణం సుమారు 40 వేల యకరాలు ఉండవచ్చు. సైతం కోసం రైతులు పెట్టిన లక్షల రూపాయల పెట్టుబడి వృథా అయిపోయింది.

కొద్దిపాటిగా పడినవర్షాలకు పంటలు వేయటానికి విత్తనముల కరువు ఏర్పడింది. మరికొంత సుందివర్షాలు పడితేగాని ప్రస్తుతం విరివిగావున్న వేరుశనగ (వేరుశనగ) అధిక పైరు పండదు. దాదాపు రెండు నెలలనుండి వ్యవసాయ కూలీలకు పనులులేవు [illegible] ఎటువంటి అవకాశాలులేవు. ప్రస్తుతం జొన్నలు ఇస్తారు రు. 80, ఒడ్లు ఇస్తారు రు. 130 లు అమ్ముతున్నారు. పేదప్రజానీకానికి విపరీతంగా పెరిగిపోయిన ఈ అధిక ధరలకు పనులులేని ఈ దినాల్లో కొనలేకనే దుర్భరంగా వుంది.

తాలూకాలో మొత్తం 76 పంచాయితీలుండగా దాదాపు 60 పంచాయితీలు పూర్తి మెట్టగ్రామాలు. ప్రభుత్వ లెక్కల ప్రకారం మొత్తం పంట సాగయ్యే 160000 ఎకరాల్లో, 30 వేల ఎకరాలకు మాత్రమే కె. సి. కెనాల్ క్రింద వున్నది. కాగా నీరందే 10, 14 గ్రామాలు మినహాయిస్తే తాలూకా అంతా మెట్ట ప్రాంతం క్రింద లెక్క. కె. సి. కెనాల్ ప్రాంత రైతాంగంపై వినియోగమైన పెనాల్టీలను విధించటం మరి దారుణం. వీటిని రద్దు చేయాలి.

ప్రభుత్వం వెంటనే ఈ క్రింది తక్షణ కార్యక్రమాలు చేపట్టాలి.

కె. సి. కెనాల్ క్రింద నీరందే 10.12 గ్రామాలు మినహా తాలూకాలోని ప్రతి పంచాయితీకి ఒక చౌక డిపోను తెరచి సరసమైన ధరకు ధాన్యం అందించాలి.

రైతుల పెట్టుబడికి అవసరమైన అప్పులు విరివిగా ఇవ్వాలి.

వ్యవసాయ కూలీలకు పనులు కల్పించటానికి పతంవారి చెర్వు కోట [illegible] దగ్గర 562 వేల రిజర్వాయరు 14 వేలపైగా [illegible] నష్టము చేసే గండేరు రిజర్వాయరు మున్నగు పద్ధతులను ప్రారంభం చేపట్టాలి.

ప్రభుత్వము బావుల త్రవ్వకం అందుకయ్యే అప్పును కొన్ని వాయిదాల క్రింద తీర్చే పద్ధతిని అమలుపర్చాలి. బావుల త్రవ్వడానికి అవసరమైన రిగ్గు యంత్రాలను తాలూకాకు తెప్పించాలి.

సత్తెనపల్లి తాలూకా

గింజుపల్లి బంజరు సాగుదార్లకు రక్షణ

కల్పించవలసిందిగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబరు 13

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా గింజుపల్లిలో బంజరు సాగుదార్లపై భూస్వాములు జరుపుతున్న సాంఘిక బహిష్కారాన్ని, దౌర్జన్య చర్యలను వెంటనే అరికట్టి, సాగుకు లాయకీ అయిన ఫారెస్టు బంజరు సాగుకు సౌకర్యాలు కల్పించి అధికాహారోత్పత్తికి తోడ్పడవలసిందిగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బొద్దు కృపానందం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

గింజుపల్లి వ్యవసాయ కార్మికులు. హరిజన, బంజారా, యాదవ, బోయ, ముస్లిం, తెలగ కులాలకు చెందిన వీరు పేదలైన పల్లె ప్రజలు ఆ ప్రాంతంలో ఉన్న పూర్వపు వనాలు, సుబ్బమ్మ గూడెం, [illegible], కొండగుట్ట అను పేర్లుగల ఫారెస్టు బంజరులో సాగుకు లాయకీగాయున్న సుమారు 123 ఎకరాల బంజరు భూమిని సాగు చేస్తూ ఉన్నారు.

ఇంకా అదనంగా ఫారెస్టు భూమి సాగుకు లాయకీ అయినది. మొత్తం 833 ఎకరములు ఖాళీగా యున్నది.

ఈ భూమిని సాగుచేసుకొంటున్న సాగుదార్లపై గ్రామంలో ఉన్న గ్రామ పెత్తందారులు, స్వార్థపరులు కొంతమంది ఈ భూమిని పేదప్రజలకు దక్కకుండా చేయాలని కుట్ర ప్రయత్నము చేస్తున్నారు.

పల్లె ప్రజలను గ్రామములోనికి రానివ్వకుండా సాంఘిక బహిష్కారాలు చేస్తూ నానా యిబ్బందులకు గురిచేస్తున్నారు.

ఒకరోజున బంజరు సాగుదార్లు ఊరిలో వున్న కొలిమి దగ్గర తమ వ్యవసాయ పనిముట్లు, పదునులు, నారలు బాగుచేయించు కొను సమయంలో గ్రామంలోని కొంతమంది రౌడీలు వచ్చి మీరు కొలిమికి రావటానికి వీలులేదని, కొలిమిలో కాలుతున్న పదునులను లాగివేసి [illegible] వారిని అప్పటినుంచి వెళ్ళగొట్టి నానా దుర్భాషలాడారు. వీరితో కొంతమంది వచ్చి [illegible] బెదిరించటం జరుగుతున్నది. ఈ విషయం సాగుదార్లు అంతా కలసి పోలీసు అధికారులకు సహా తెలియచేసుకొన్నారు, అయినా పై అధికారులు ఇంతవరకు ఏ మాత్రం చర్య తీసుకోలేదు.

ఈ సాగుదార్లు చేస్తున్న భూమి ఆ గ్రామానికి చుట్టూగాని యున్నది. ఈ గ్రామ పెత్తందార్లు ఈ భూమిని వీరికి దక్కకుండా చేయాలని భూస్వాములు ఎత్తులు కోసం తాలూకా రెవిన్యూ అధికార్లకు లంచాలిచ్చి [illegible] దొంగ [illegible] సృష్టించి దొంగపట్టాలు పుట్టించి. వీరికి దక్కకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. గింజుపల్లి సాగుదార్లకు ప్రభుత్వం వెంటనే రక్షణ కల్పించి, పెత్తందార్ల స్వార్థపరుల దౌర్జన్యాలను అరికట్టాలి.

బంజరు సాగుదార్లకు వెంటనే సాగు పట్టాలు మంజూరు చేయాలి.

సాగుకు లాయకీగా యున్న ఫారెస్టు బంజరులను రెవెన్యూ శాఖకు బదిలీచేసి స్థానిక పేదలకు సాగు పట్టాలు కల్పించి దేశ ఆహారోత్పత్తికి తోడ్పడాలని కోరుచున్నాను.

విజయరామరాజు ప్రభృతులపై చర్యలు

రద్దుపర్చాలని కడపజిల్లా ప్రాథమిక ఉపాధ్యాయ సంఘ డిమాండ్

కడప, సెప్టెంబరు 12

శ్రీయుతులు విజయరామరాజు, చిక్కం నాగేశ్వరరావు, నాగముని గార్లపై రాష్ట్ర ఫెడరేషన్ తీసుకున్న శిక్షా చర్యలను రద్దు పరచాలని కడపజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది.

ఈనెల 7, 8 తేదీలలో కడపజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ అధ్యక్షవర్గ కౌన్సిల్ సమావేశము 21 వ వార్డు మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలు హాలులో సంఘాధ్యక్షులైన శ్రీ వి. విజయరామరాజు అధ్యక్షతన జరిగింది. జిల్లా సంఘ కౌన్సిల్ సభ్యులు ప్రత్యేకాహ్వానితులు కలసి 74 మంది హాజరైరి.

కడపజిల్లా యస్. టి. వో. సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్.వి. రామప్పం జిల్లా టీచర్స్ గిల్డు సహాయ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణమూర్తి ప్రత్యేకాహ్వానితులుగా హాజరై తమ సందేశములనిచ్చారు.

అధ్యక్షుల తమ ప్రారంభోపన్యాసంలో అనావృష్టివల్ల దుర్భిక్షము ఏర్పడుతుండగా ప్రజలు వలసపోతున్న పరిస్థితులు ఏర్పడినవనియూ, అందువల్ల స్కూళ్ళలో హాజరీశాతం తగ్గి ప్రమాదము కలదనియూ వెంటనే కడప జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు పనులు చేపట్టాలని చెప్పారు. ప్రభుత్వంవారు ఉపాధ్యాయ విద్యార్థుల నిష్పత్తి 1:40 గా నిర్ణయించినందువల్ల విద్యా ప్రమాణం ఎంతో పడిపోగలదనియూ, [illegible] నిష్పత్తి 1:30 గా నిర్ణయించుటకు తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని కూడా అన్నారు.

తదుపరి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగముని గత కౌన్సిల్ సమావేశము నుండి ఈ కౌన్సిల సమావేశము జరుగువరకు జరిగిన జిల్లా సంఘ కృషిని గురించి భవిష్యత్తులో ఎదుర్కొనవలసిన సమస్యలను గురించి సుదీర్ఘమైన రిపోర్టును, గత ఏడు మాసాల జిల్లా సంఘ ఆర్థిక రిపోర్టును, టీచర్ల హైకోర్టు కేసుకు సంబంధించిన జమా ఖర్చులను ప్రవేశపెట్టగా సుదీర్ఘ చర్చ అనంతరం ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదించింది.

గత నెలలో రాష్ట్ర ఫెడరేషన్ క్రమశిక్షణాచర్యల పేరుతో శ్రీ వి. విజయరామరాజుగారిని ఉపాధ్యాయ ప్రతినిధి కార్యము నుండి తొలగించడము, శ్రీ చిక్కం నాగేశ్వరరావుగారిని రాష్ట్ర కౌన్సిల్ సభ్యత్వము నుండి సస్పెండు చేయడమూ, శ్రీ కె. నాగమునిగార్కి హెచ్చరిక చేయడం వంటి క్రమశిక్షణా చర్యలను ఈ కౌన్సిల్ సుదీర్ఘంగా చర్చించినదనియూ, [illegible] భావించుచున్నట్లూ, వీరు గత 20 సంవత్సరాలుగా ఫెడరేషన్‌కు చేసిన సేవను త్యాగాలను [illegible] వీరిపై క్రమశిక్షణా చర్యలను తీసుకున్న వెంటనే రద్దుపరచాలని రాష్ట్ర ఫెడరేషన్‌ను ఈ కౌన్సిలు అభ్యర్థించినది.

జిల్లాసంఘ కార్యవర్గసభ్యులైన శ్రీ యస్. ఎ. జానీ సాహెబ్ శ్రీ వి. విజయరామరాజుగారిపై కౌన్సిల్ను [illegible] ప్రచురించిన కరపత్రముపై చర్చ జరిగినది. చర్చానంతరము ఆరోపణలు నిరాధారములైనవని, అలా ప్రచురించిన శ్రీ ఎస్. ఎ. జానీసాహెబ్ తొందరపాటు తనంతో కరపత్రం వేసినందులకు పశ్చాత్తాపము వెలిబుచ్చి కౌన్సిల్ కార్యవర్గం రూపొందించే రీతిగా [illegible] పత్రము ప్రింటుచేయగలనని వాగ్దానము

శ్రీ జానీసాహెబ్‌గారిపై తగుచర్య తీసుకొనుటకు కార్యవర్గానికి అధికారమిస్తూ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఆ తర్వాత పలు తీర్మానములను జిల్లా సంఘ సహాయ కార్యదర్శి శ్రీ కె. యోగేష్ ప్రవేశపెట్టగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించడమైనది.

ముమ్మిడివరం సమితి ఉపాధ్యాయుల సంఘ డిమాండ్

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం చెయ్యేరులో శ్రీ కె. సుదర్శనం అధ్యక్షతన జరిగింది.

జిల్లా సంఘ కార్యదర్శి, సహాయ కార్యదర్శి శ్రీయుతు నరసింహస్వామి, నాగేశ్వరరావు హాజరైనారు. శ్రీ నరసింహస్వామి శిక్షాచర్యలు ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో వివరించారు.

చర్చల అనంతరం రాష్ట్ర ఫెడరేషన్ తీసుకున్న శిక్షాచర్యలను నిరసిస్తూ వెంటనే వాటిని రద్దుపర్చాలని రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ లక్ష్మయ్యగారిని కోరుతూ తీర్మానించారు.

చెయ్యేరు కేంద్రం ఉపాధ్యాయుల డిమాండ్

చెయ్యేరు కేంద్రం ఉపాధ్యాయ సంఘ సమావేశం సెప్టెంబరు 7 వ తేదీ జరిగింది. శ్రీ నరసింహారావు అధ్యక్షత వహించారు.

శ్రీ విజయరామరాజు ప్రభృతులపై తీసుకున్న శిక్షా చర్యలను రద్దుపర్చాలని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రలో హిందీ అభివృద్ధికి కేంద్ర సహాయానికై అభ్యర్థన

శ్రీ వై. ఈశ్వరరెడ్డిచే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యావిధాన సంస్థ రూపొందించిన తీర్మానంలో హిందీని సంధాన భాషగా అభివృద్ధిపరిచేందుకు అన్ని విధాలకృషి చేయాలని చెప్తున్నారే హిందీయేతర రాష్ట్రాలలో హిందీ అభివృద్ధికి, ప్రత్యేకించి హిందీ అధ్యాపకుల నియామకం విషయంలో యిచ్చే ఆర్థిక సహాయాన్ని నిలిపివేయటం సరికాదని పార్లమెంటులో కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి కేంద్ర ఫైనాన్సు కమిషన్ అధ్యక్షునికి సెప్టెంబరు 4 న లేఖ వ్రాశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని హైస్కూళ్లలో 2800 మంది హిందీ అధ్యాపకులు ప్రస్తుతం కలరు. ఇటీవల 700 మిడిల్ స్కూళ్ళను హైస్కూళ్ళుగా మార్చినందువల్ల, వాటిలో హిందీ అధ్యాపకుల స్థానాలు ఖాళీగానేవున్నవని వారాయన తెలియజేశారు.

ఆంధ్ర ప్రభుత్వం డబ్బు లేనందువల్ల ఆ స్కూళ్ళలో హిందీ ఉపాధ్యాయులను నియమించలేనని అంటున్నందున కేంద్ర ప్రభుత్వం హిందీ అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో హిందీ విద్యావిధానం నిరంతరాయంగా కొనసాగేందుకు వీలుగా ప్రస్తుతం పనిచేస్తున్న హిందీ అధ్యాపకులను శాశ్వతంగా నియమింపవలసిన వున్న హిందీ అధ్యాపకుల విషయంలో మా రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఆర్థిక సహాయాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం యీ సంవత్సరం అర్థిక సహాయం అడగలేదని, కాని తాను సమస్యను పరిశీలిస్తానని ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ త్యాగి సమాధానం యిచ్చారు.

రచనల పోటీలు

నల్లగొండ, సెప్టెంబరు 8

యువ రచయితలను ప్రోత్సహించేందుకు నల్లగొండ యువరచయితల సమితి దీపావళి సందర్భంగా రచనల పోటీలను ఏర్పాటు చేసినది.

శ్రీ యం. యాదగిరిరెడ్డి, యువ రచయితల సమితి కార్యదర్శి, నల్లగొండకు వ్రాసి వివరములు పొందవచ్చును.

నిరర్థకమైన గిరిజన ఆర్థిక అభివృద్ధిమండలి

గిరిజన సంస్కృతీ పరిశోధనా సంస్థ అధ్యయనంలో వెల్లడి

హైదరాబాదు, సెప్టెంబరు 13

ఒక దశాబ్దం క్రితం ప్రభుత్వంవారిచే నియమించబడిన ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు గిరిజన ఆర్థికాభివృద్ధి సంస్థ ఎట్టి ఫలితాలనూ సాధించలేకపోయిందని గిరిజన సాంస్కృతిక రీసెర్చి శిక్షణా సంస్థ జరిపిన అధ్యయనంలో వెల్లడైనది.

చిరకాలంగా సాగుతున్న మధ్య దళారీల నుండి గిరిజనులను రక్షించటంలోగాని, వారి అటవీ ఉత్పత్తులకు తగిన ధరలను చెల్లించటంలోగాని ఈ సంస్థ ఎట్టి ఫలితాలను సాధించలేకపోయిందని ఈ విషయంపై అధ్యయనం గావించిన గిరిజన సంస్కృతీ రిసెర్చి శిక్షణాసంస్థ తన అధ్యయనంలో తెలుపుతుంది.

ఈ గిరిజన ఆర్థికాభివృద్ధిసంస్థ 10 సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడింది. మధ్యదళారీలనుండి గిరిజనులను రక్షించటం దాని ప్రధాన ధ్యేయం.

అయితే యీ సంస్థ పని తీరు ఏ విధంగా ఉందంటే ఉదాహరణకు చింతపండు 10 కిలోల ధర బజారులో [illegible] రూపాయలు ఉండగా యీ అభివృద్ధి కార్పొరేషన్ గిరిజనులకు 2 రూపాయల 87 పైసలు మాత్రమే చెల్లిస్తోంది.

బజారు ధరలో 45 శాతాన్ని మాత్రమే ఈ సంస్థ గిరిజనులకు ఇస్తోంది. కనీసం 50 శాతంధరనయినా హామీ ఇవ్వలేకపోతోంది.

ఈ సంస్థ 5 జిల్లాలలోని 3719 గిరిజన గ్రామాలలో పనిచేసింది. ఈ సంస్థనుండి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించటంలో గిరిజనులు చాలా గౌరవప్రదంగా వ్యవహరిస్తున్నారు. సంస్థ ఇచ్చిన 2 లక్షల 38 వేల రూపాయల మొత్తం రుణాలలోను ఇప్పటికే 1 లక్ష 72 వేల రూపాయలు తిరిగి గిరిజనులచే చెల్లించి వేయబడినాయి.

ఈ వివరాలన్నిటినీ గిరిజన సంస్కృతి

ఆదిలాబాద్ పట్టణ కమ్యూనిస్టుసమితి సమావేశం

ఆదిలాబాదు, సెప్టెంబరు 12

ఆదిలాబాదు పట్టణ కమ్యూనిస్టు కౌన్సిల్ సమావేశము సెప్టెంబరు 3 వ తేదీ రామ్ చందర్‌రావు అధ్యక్షతన జరిగింది. ధరల పెరుగుదలను అరికట్టటం, ప్రభుత్వోద్యోగుల వేతనాన్ని నిత్యావసర వస్తువుల ధరల ననుసరించి నిర్ణయించటం. పేదలకు కట్టెల మోపులకోసం చిట్టీలివ్వటం. వ్యవసాయ కూలీల కనీసపు వేతన చట్టాన్ని అమలు జరపటం, ఆదిలాబాదునుంచి నిరవధికంగా దొంగరవాణా అవుతున్న బియ్యపు రవాణాను ఆపటం వంటి విషయములు చర్చించారు. పైవాటిని సాధించుటకుగాను 19 న జేసిన కలెక్టరుకు మెమోరాండం ఇవ్వటానికి ఉద్యమించు ఆవశ్యకతను కౌన్సిల్ నిర్ణయించింది.

గుంటూరులో అధిక ధరలు

గుంటూరు, సెప్టెంబరు 13

గుంటూరు పట్టణంలో నిత్యజీవితావసర వస్తువుల ధరలు సామాన్యులకు భరించలేనంతగా పెరిగి పోతున్నాయి. ఉప్పు, పప్పు, చింతపండు మొదలైన నిత్య జీవితావసర వస్తువుల వెలలు రోజు రోజుకూ గగనం అంటుతూ తయారవుతున్నాయి. ఈ పద్ధతి రెండు నెలల క్రితం తగ్గినట్లేతగ్గి తిరిగి ఊహకు అందరానట్లుగా పెరిగిపోయినవి. (వి. వి.)

గుంటూరు పట్టణ పొగాకు డీలర్ల సమావేశం

గుంటూరు, సెప్టెంబరు 12

పట్టణ టుబాకో హోల్‌సేల్ అండ్ రిటైల్ డీలర్సు అసోసియేషన్ సమావేశం ఈ నెల 8 వ తేదీన జరిగింది. సమావేశంలో శ్రీ వల్లంశెట్టి [illegible] అధ్యక్షత వహించారు.

68 - 69 సంవత్సరానికిగాను నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ శింగంశెట్టి రంగయ్య, ఉపాధ్యక్షులు శ్రీ కాకం సుబ్బయ్య, కార్యదర్శి శ్రీ యక్కలి వెంకట రామారావు సహాయ కార్యదర్శి శ్రీ షేక్ బాషాసాహెబ్ కోశాధికారి శ్రీ [illegible] నాగభూషణం కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు సానకారం వెంకటేశ్వర్లు, అయితా బాలకోటేశ్వరరావు వి. సర్వయ్య, కనపర్తపూడి గౌరీశ్వరరావు, తూనుగుంట్ల [illegible], కనపర్తి నాగేశ్వరరావు, బూరసాటి సత్యనారాయణ, రామిశెట్టి వెంకటసుబ్బయ్య, కత్తెర నాగేశ్వరరావు, వల్లంశెట్టి వెంకట్రావు, [illegible] కోటేశ్వరరావు, ఇతరా లక్ష్మణరావు.

ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ గూడపాటి వీరయ్య.

వరంగల్‌లో నీటి సమస్య

తక్షణ చర్యలకై డిమాండ్

వరంగల్, సెప్టెంబరు 13

ఆందోళనకరంగా తయారైన వరంగల్ పట్టణ నీటి సమస్య పరిష్కారానికి, చౌక డిపోల స్థాపనకు తక్షణం చర్యలు తీసుకోవాలని పట్టణ కమ్యూనిస్టు పార్టీ సర్వసభ్య సమావేశం డిమాండు చేసింది.

వరంగల్ పట్టణ కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశం ఇటీవల పార్టీ కార్యాలయంలో శ్రీ దిడ్డి వీరయ్య అధ్యక్షతన జరిగింది.

ప్రారంభంలో శ్రీ తోకల రాజిరెడ్డి జిల్లా కౌన్సిల్ నిర్ణయాలపై రిపోర్టు యిస్తూ ప్రభుత్వం కరువు తీవ్రతను గుర్తించి సత్వర చర్యలు గైకొనేలా చేయుటలో మన పార్టీ అగ్రగామిగా ఉండాలని ఉద్ఘాటించారు. నేటి ఈ కరువును ఎదుర్కొనుటకు ఒక పరీక్షగా యెంచి ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.

తదనంతరం పట్టణ పార్టీ కార్యదర్శి శ్రీ యం. కాశీనాథ్ గత జనరల్‌బాడీ నుండి నేటివరకు జరిగిన కార్యకలాపాలపై సమగ్రంగా రిపోర్టు యిచ్చారు.

మధ్యప్రదేశ్‌లో 800 మంది కమ్యూనిస్టుకార్యకర్తల అరెస్టు

భూపంపకాన్ని కోరుతూ శాసనసభవద్ద ప్రదర్శనలు జరిపినందుకు 7 రోజుల జైలు

భోపాల్, సెప్టెంబరు 12

ఐక్య సంఘటన ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలకు నిరసనగా నేడు మధ్యప్రదేశ్ శాసన సభవద్ద ప్రదర్శన జరిపిన 800 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

నామమాత్రపు విచారణ జరిపిన తరువాత వారికి 7 రోజుల జైలు శిక్షలు విధించ బడింది.

భూమి లేనివారికి వ్యక్తంగా భూమి పంపిణీ జరగాలనీ, పెంచిన నీటి పారుదల పన్నును తగ్గించాలనీ కోరుతూ ప్రదర్శకులు దళాలవారీగా శాసనసభ ముందు ప్రదర్శనలు జరిపారు.

అంతకుముందు శాసనసభా ప్రాంతాన్ని నిషేధ ప్రాంతంగా పోలీసులు ప్రకటించారు. దళాలవారీగా నిషేధ ప్రాంతంలో ప్రవేశించిన ప్రదర్శకుల నందరినీ పోలీసులు అరెస్టు చేసివెంటనే అక్కడినుండి తీసుకెళ్లారు.

ఇటావాలో పోలీసుల కాల్పులు

4 గురి మృతి : 100 మందికిపైగా గాయాలు

లక్నో, సెప్టెంబరు 12

"ఇటావాపట్నంలో సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రదర్శకులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో 4 గురు చనిపోయారనీ, వందమందికి పైగా గాయపడ్డారనీ ఈ రాత్రి ఆలస్యంగా యిక్కడకు అధికారవర్గాలనుండి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

పోలీసుల అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రదర్శకులు ఇటావా నగరానికి చెందిన కొతవార్ పోలీసుస్టేషనును ఘెరావో చేసి, పోలీసులపై కాల్పులు జరిపారని జిల్లాపోలీసు సూపరింటెండెంటు ఫోనులో యు. ఎన్. ఐ. వార్తాసంస్థకు తెలియచేశారు.

ప్రదర్శకులకు నాయకత్వం వహించి పార్లమెంటు సభ్యులు శ్రీ అర్జున్‌సింగ్. భదోరియా, శ్రీమతి సరళా భదోరియాలతో బాటు 47మంది వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

గాయపడినవారిలో 60 మంది పోలీసు లున్నారనీ. గాయపడిన వారందరినీ హాస్పిటల్లో చేర్చారనీ. గుంపులోని కొందరు దుండగులు పోలీసులపై కాల్పులు జరిపారనీ, ఆత్మరక్షణ కోసం ప్రతిగా పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చిందనీ జిల్లా మేజిస్ట్రేట్ ప్రకటించారు.

ఈ సంఘటన జరిగిన వెంటనే జిల్లా మొత్తంమీద 144 వ సెక్షన్ విధించారు. వారంరోజులపాటు విద్యాసంస్థలన్నింటిని మూసివేయవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చారు.

ఈ ఘటనపై న్యాయవిచారణ జరిపించేందుకు, జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులను జారీచేశారు.

న్యాయవిచారణకు డిమాండ్

ఇటావా, సెప్టెంబరు 13

పోలీసులు విచక్షణారహితంగా ప్రజలను బయటకు యీడ్చి, కొట్టి వారి గృహాలను లూటీ చేశారని, ప్రభుత్వం కొతవార్ కాల్పులతో సంబంధమున్న అధికార్లందరినీ తొలగించి న్యాయవిచారణ జరిపించాలని నేడొక ప్రకటనచేస్తూ రాష్ట్ర సోషలిస్టు పార్టీనాయకులు శ్రీ శర్మ, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు ప్రతాప్‌సింగ్‌లు ప్రభుత్వాన్ని కోరారు.

పోలీసుల కాల్పుల వలన 12 మంది చని పోయారనీ, అనేక మంది గాయపడ్డారని వారు పేర్కొన్నారు. పోలీసుల కాల్పులపై వెంటనే న్యాయవిచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

కడపలో 7 గురు సాగుదార్ల అరెస్టు

కడప, సెప్టెంబరు 12

పాత కడప చెరువు లోతట్టు భూములను గత 30 సంవత్సరాలుగా సాగుచేస్తున్న హరిజనులు నిన్న యథాప్రకారం ఆ భూములను దున్నుతుండగా వారిని పోలీసులు అరెస్టు చేశారు.

కడపపట్టణంలోని సాయిపేట, మాసాయిపేట ప్రాంతాలకు చెందిన హరిజనులు, మరికొంతమంది సాగుదార్లు గత 30 యేండ్లుగా పాతకడప చెరువు లోతట్టు భూములను సాగుచేస్తున్నారు. భూమి శిస్తును చెల్లిస్తూనే వస్తున్నారు.

ఈనెల 11 వ తేదీన సాగుదార్లు యథా ప్రకారం ఆ భూములను సాగుచేస్తుండగా కడప డిప్యూటీ తహసీల్దారు, పి. డబ్ల్యు. డి అధికారి మరియిద్దరు పోలీసులతోవచ్చి శ్రీపతి బోజమ్మను శ్రీయుతులు గాలి మోషే, వెంకటేశు, మండాల బాలచెన్నయ్య, అక్కిదిన్ని చెవడానం, అక్కిరెడ్డి ముత్యాలయ్య, బాసు గురవయ్య, కె చెన్నపందన్నలను అరెస్టుచేసి 2 వ పోలీసుస్టేషన్‌లో నిర్బంధించారు, నిన్న సాయంత్రం తిరిగి విడుదల చేశారు.

గుంటూరు రిక్షా కార్మిక సమ్మె

3 వ రోజు జయప్రదం

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, సెప్టెంబరు 12

రిక్షా అద్దె పెంపుకు నిరసనగా గుంటూరులో రిక్షాకార్మికులు జరుపుతున్న సమ్మె 3 వ రోజున పూర్తిగా జయప్రదమైంది.

దాదాపు 200 మంది కార్యకర్తలు దళాలుగా ఏర్పడి పట్టణంలో వివిధ రిక్షాకార్మిక కేంద్రాలలో పర్యటిస్తూ కార్మికులకు ఉత్సాహాన్నిస్తున్నారు.

రిక్షాలు లేని లోపం పట్టణంలో చాలా చోట్ల కనబడుతున్నది. బస్ స్టాండులోనూ, రైల్వేస్టేషన్‌వద్ద కొన్నిజట్కాలు, [illegible] మాత్రం కనబడుతున్నాయి.

తమ ప్రయాణ సౌకర్యం దెబ్బ తిన్నప్పటికీ ప్రజలు రిక్షా కార్మికుల సమ్మెపట్ల సానుభూతి వైఖరితోనే వున్నారు.

బీహార్ కాంగ్రెస్ నుండి అసమ్మతి వర్గీయుల రాజీనామాలు

పాట్నా, సెప్టెంబరు 11

బీహార్ రాష్ట్ర కాంగ్రెస్‌లోని అసమ్మతి వర్గ సంఘ కార్యవర్గసభ్యులైన శ్రీయుతులు రాజేంద్రమిశ్రా, అబ్దుల్‌కయూమ్ అన్సారీ, ప్రభునాథతివారీ, దారోగాప్రసాద్‌రాయ్, కమలనాథ్ తివారీ (పార్లమెంటు సభ్యుడు), కుమారి రాజేశ్వరీ సరోజ్‌దాస్‌లు తమ రాజీనామాలను ప్రధాన మంత్రికి, కాంగ్రెస్ అధ్యక్షునికి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునికి పంపారు.

అందులో రాజేంద్రమిశ్రా, అన్సారీలు రాష్ట్ర ఎన్నికల కమిటీలో సభ్యులు కూడా.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నల్గవ కార్యదర్శిగా అసమ్మతి వర్గీయుని నియమించక పోవడం, ఎన్నికల కమిటీలో సెప్టెంబరు 8 ఒప్పందం ప్రకారం అసమ్మతి వర్గీయులకు మూడు స్థానాలివ్వక పోవడం తమ రాజీనామాలకు కారణమని శ్రీ తివారీ తెలియ జేశారు.

మాస్కో ఒప్పందం సక్రమంగా అమలు

ఢిల్లీ సంభాషణలలో సోవియట్ ప్రతినిధివర్గ నాయకుని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

జెక్ సమస్యపై మాస్కోలో కుదిరిన ఒప్పందం సక్రమంగా అమలుజరుగుతున్నట్లు ఇక్కడ జరుగుతున్న భారత్ - సోవియట్ సంభాషణలలో సోవియట్ ప్రతినిధులు వివరించినట్లు తెలుస్తున్నది.

జెకోస్లోవేకియాలో వార్సా రాజ్యాల జోక్యం గూర్చి, సోవియట్ వైఖరి గూర్చి సోవియట్ ప్రతినిధివర్గనాయకుడు ఫిర్యూబిన్ భారత ప్రతినిధివర్గానికి వివరంగా తెలియ జేసినట్లు పి. టి. ఐ. తెలుపుతున్నది.

నేడు రెండు దఫాలుగా 5 గంటలపాటు జరిగిన చర్చలలో అంతర్జాతీయ పరిస్థితిని గూర్చి ఉభయ ప్రతినిధివర్గాలు చర్చించాయి.

యూరప్ భద్రత, అమెరికా - సోవియట్ సంబంధాలు, సోవియట్-చైనా సంబంధాలు గూర్చి సోవియట్ ప్రతినిధి వర్గం నాలుగు గంటలపాటు వివరించినట్లు తెలుస్తున్నది.

జెనీవాలోని 18 దేశాల నిరాయుధీకరణ కమిటీకి సోవియట్ సమర్పించిన నిరాయుధీకరణ ప్రతిపాదన గూర్చి కూడా ఫిర్యూబిన్ వివరించారు.

వచ్చే ఐ. రా. స. సర్వసభ్య సమావేశంలో ఈ విషయం చర్చించబడ గలదని తెలుస్తున్నది.

ప్రపంచ శాంతి, భద్రతకూ అలీనదేశాలు చేస్తున్నకృషి, ఈ దేశాలు వహిస్తున్న పాత్రను గుర్తించినట్లు ఫిర్యూబిన్ వివరించారు.

జరగనున్న అలీనదేశాల మహాసభ గూర్చి భారత ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ రాజేశ్వరదయాళ్ వివరించారు. అలీన విధానానికి భారతదేశం కట్టుబడి వుంటుందని ఆయన వివరించారు.

రేపటి సమావేశంలో భారత - పాకిస్తాన్ దేశాల సంబంధాల గూర్చి ప్రస్తావించ బడ గలదని తెలుస్తున్నది

ప్రధానితో ఫిర్యూబిన్ భేటీ

సోవియట్ ప్రతినిధి వర్గ నాయకుడు ఫిర్యూబిన్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకున్నారు.

సోవియట్ అధ్యక్షుడు పోద్గోర్నీ, ప్రధాని కొసిగిన్, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బ్రెజ్నెవ్‌ల శుభాకాంక్ష సందేశాలను ఆయన ప్రధానికి అందజేశారు.

పి. యస్. పి. మొండివైఖరి

యు.పి.లో ఐక్యసంఘటన ప్రయత్నాలు విఫలం

లక్నో, సెప్టెంబరు 12

పి.యస్.పి. మొండి వైఖరివల్ల యు. పి. మధ్యంతర ఎన్నికలలో వామపక్ష ఐక్య సంఘటన ఏర్పాటుకు కమ్యూనిస్టుపార్టీ, ఎస్. ఎస్. పి లు జరిపిన ప్రయత్నాలు నేడు విఫల మయ్యాయి.

జెక్ సమస్యపై కమ్యూనిస్టుపార్టీ అవలంబించిన వైఖరివల్ల తాను కమ్యూనిస్టుపార్టీతో ఐక్యసంఘటనలో చేరనని పి. ఎస్. పి. తెలిపింది.

అయితే ఏదిఏమైనప్పటికీ వామపక్ష ఐక్యసంఘటన ఏర్పాటు ప్రయత్నాలు కొనసాగించాలని కమ్యూనిస్టు నాయకులు శ్రీ రమేష్‌సిన్హా, ఎస్. ఎస్. పి. నాయకులు శ్రీ రామ్ నరేష్‌కుష్వా నిర్ణయించారు.

కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. లు నేడిక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్. ఎస్. పి. ప్రతినిధి పైనిర్ణయాన్ని వెల్లడించారు.

మరొక ప్రధాన పక్షమైన రిపబ్లికన్‌పార్టీ నేటి సమావేశానికి ప్రతినిధుని పంపలేదు

సమగ్ర విద్యాపథకం అమలు చేస్తాం

రాష్ట్ర విద్యామంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 12

కేరళ రాష్ట్రంతో బాటు దేశంలోని ఏ యితర రాష్ట్రంలోనూ లేనటువంటి, బ్రిటిష్ విద్యాపథకాన్ని పోలినటువంటి ఒక సమగ్రమైన విద్యాపథకాన్ని ఆంధ్ర ప్రభుత్వం తేబోతున్నదని ఆంధ్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ ప్రకటించారు.

బి. డి. వో లకు విస్తరణాధికారులకు ప్రకటించినట్లుగానే ఉపాధ్యాయుల కోసం కూడా ఒక సమాచార గ్రంథాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరాంతంలోగా ప్రకటించ నున్నదనికూడా విద్యామంత్రి ప్రకటించారు.

స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థలకు గ్రాంటు

బొంబాయి, సెప్టెంబరు 12

స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థలకు భారత ప్రభుత్వం భవన నిర్మాణానికై గ్రాంట్లు ఇవ్వడానికి నిర్ణయించింది.

నాట్యం, నాటక ప్రదర్శన, సంగీతం, లలిత కళలు ఇందులకై సారస్వత సంఘాలకు యీ పథకం వర్తిస్తుంది. మున్సిపాలిటీలకు, విశ్వవిద్యాలయాలకు చెందిన సాంస్కృతిక సంస్థలకు యీ పథకం వర్తించదు.

స్థలం ధరను మినహాయించి భవన నిర్మాణానికయ్యే ఖర్చులో సగం మొత్తాన్ని, ఒక్కొక్క సంస్థకు ఒక లక్ష రూపాయలకు మించకుండా ప్రభుత్వమిస్తుంది.

భారతప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖకు ఆ యా సంస్థలు దరఖాస్తుఫారాలను తెప్పించు కోవచ్చు.

రాష్ట్రమంత్రులచే గోదావరి ఆనకట్ట పరిశీలన

రాజమండ్రి, సెప్టెంబర్ 11

ధవళేశ్వరంవద్ద గోదావరి ఆనకట్టను నేడు రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీ కీలం సిద్దారెడ్డి, అటవీశాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి, దేవాదాయశాఖ మంత్రి శ్రీ రామలింగరాజు పరిశీలించారు.

నీటిపారుదల పద్ధతులను, ఆనకట్ట విశేషాలను సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కె. నాగేశ్వరరావు వివరించారు. గోదావరి నీరు తూర్పు గోదావరిజిల్లాలోని వివిధప్రాంతాలకు సరఫరా చేయుటలో కలిగే నష్టాలపై మంత్రులు అక్కడగల ఇంజనీర్‌లతోనూ ఇతర పి. డబ్ల్యు. డి. అధికారులతోను చర్చించారు.

తరువాత మంత్రి శ్రీసిద్దారెడ్డి అటవీ శాఖ ఉద్యోగుల క్వార్టర్సుకు శంకుస్థాపన చేశారు. మంత్రి రామస్వామి, తరువాత ఇక్కడ గల రంపపు మిల్లులో మరొక విభాగానికి ప్రారంభోత్సవం చేశారు.

ఇటలీ పార్టీ

(వ పేజీ తరువాయి)

ఉంటే. అటువంటి ప్రతిపాదనను అంగీకరించ టానికి ఇటలీ పార్టీకి అభ్యంతరంలేదని. మహాసభ జరపటంవల్ల ఉన్న భేదాభిప్రాయాలు, చీలికలు కనీసం తీవ్రంగానుండా వుండాలని అన్నారు.

జెక్ విదేశాంగ మంత్రి రాజీనామావార్త అబద్ధం

జెకోస్లోవేకియా విదేశాంగ మంత్రి హాజెక్ రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నదంటూ యుగోస్లావియా వార్తాసంస్థ టాంజుంగ్ పంపిన వార్తను తిరిగి ఆ వార్తాసంస్థ ఉప సంహరించింది.

ప్రాగ్‌లో వెలువడిన ఈవార్త తర్వాత ధృవీకరింపబడలేదని టాంజుంగ్ తెలిపింది.

జెక్-సోవియట్ వాణిజ్యం

గత 12 ఏండ్లుగా సోవియట్ యూనియన్ - జెకోస్లోవేకియాల మధ్య జరిగిన వాణిజ్యవివరాలను సోవియట్ సైనిక పత్రిక రెడ్‌స్టార్ నేడు ప్రకటించింది.

ఈ వాణిజ్యంవల్ల జెకోస్లోవేకియా చాలా ప్రయోజనం పొందిందని సోవియట్ పత్రిక పేర్కొన్నది.

7 లక్షల టన్నుల ప్రత్తి, లెక్కలేనన్ని ఫెరస్‌లోహాలు, కలప, యంత్రాలు, ఇతర సామాగ్రిని సోవియట్ యూనియన్‌నుంచి జెకొస్లోవేకియాకు సప్లయి అయినాయి.

అధికార వికేంద్రీకరణ అవసరమని రూడేప్రావో

జెక్, స్లావాక్ రాష్ట్రాలు ఏర్పడి, దేశంలో అధికార వికేంద్రీకరణ జరగాలని జెకోస్లోవేకియా కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక రూడ్‌ప్రావో నేడు వ్రాసింది.

అధికార వికేంద్రీకరణవల్ల ఆర్థికంగా దేశం లాభపడగలదని, ప్రముఖ ఆర్థికవేత్త [illegible] ఈ వ్యాసంలో పేర్కొన్నారు.

జెక్, స్లావాక్ రాష్ట్రాలతో జెకోస్లోవేకియా ఒక సమాఖ్యగా ఏర్పడితే దేశాభివృద్ధికి అవరోధంగా ఇంతకాలంవున్న "పాత తరహాలో యంత్రాంగాన్ని" రూపుమాప వచ్చునని ఆయన వ్రాశారు.

ఫెడరల్ వ్యవస్థవల్ల ఆర్థిక సంస్కరణల కార్యక్రమం చురుగ్గా సాగుతుందని తెలిపారు.

ఫెడరల్ వ్యవస్థను ఏర్పాటు చేయటానికి బదులు, తిరిగి పాతపంథానే చేపడితే విషాదకర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

అధ్యాపకుల స్థితిగతులపై డైరెక్టర్ అజమాయిషీ

హైదరాబాద్, సెప్టెంబరు 12

కళాశాలాధ్యాపకులపై తమకున్న అధికారాల్లో కొన్నింటిని విద్యాశాఖ డైరెక్టరుకు సంక్రమింపచెయ్యడానికి మూడు విశ్వవిద్యాలయాలు అంగీకరించాయని విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ వెల్లడి చేశారు.

ఈ అధికారాలు అధ్యాపకుల ఉద్యోగ పరిస్థితులకు సంబంధించినవనీ వీటి మూలంగా ప్రయివేటుకళాశాలాధ్యాపకుల స్థితిగతులపై అదుపు కలిగియుండే వీలు కలుగుతుందనీ విద్యామంత్రి చెప్పారు.

హైదరాబాదు విద్యార్థుల సంఘీభావం

హైదరాబాద్, సెప్టెంబర్ 11

గత కొద్దిరోజులుగా సమ్మె జరుపుతున్న వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థుల సమ్మెకు సంఘీభావాన్ని వ్యక్తపరుస్తూ హైదరాబాద్ విద్యార్థుల యూనియన్ కార్యవర్గ కమిటీ తీర్మానించింది.

న్యాయమైన విద్యార్థుల ఆందోళనను పరిష్కరించేందుకు విశ్వవిద్యాలయ అధికారులు కదిలి రావటంలేదని కమిటీ విమర్శించింది.

మూడు విశ్వవిద్యాలయాలకోను వచ్చే సంవత్సరం న్యూరెగ్యులేషన్సు ఎలాగూ వస్తుండగా ప్రస్తుతంవున్న ఈరెగ్యులేషన్సును మార్చటం అనవసరం, కాబట్టి ఈ మోడిఫైడ్ రెగ్యులేషన్సును ఉపసంహరించు కోవలసిందిగా వైస్‌ఛాన్సలర్‌ను కమిటీ పట్టుపడుతూ తీర్మానించింది.

ఆయనకు ఒక టెలిగ్రాం కూడా పంపింది.

కరువు పరిస్థితి అతి బాధాకరం

ప్రధాని సలహాదారు శ్రీ ప్రసాద్ వెల్లడి

కర్నూలు, సెప్టెంబరు 12

ప్రధాన మంత్రి ప్రత్యేక ప్రతినిధిగా యిక్కడకు వచ్చిన అనావృష్టి ప్రాంత సహాయనిధి కార్యదర్శి శ్రీ రాజేశ్వరప్రసాద్ రాయలసీమ అనావృష్టి ప్రాంతప్రజలపరిస్థితి చిక్కారి హృదయవిదారకంగా ఉందనీ, వారికి తక్షణ ప్రభుత్వ సహాయం అందవలసివుందనీ నేడిక్కడ చెప్పారు.

శ్రీ ప్రసాద్ కర్నూలు సమితికి చెందిన బండి, దాంద్రపాడు, నన్నూరు, ఓర్వకల్లు, పూడిచెర్ల గ్రామాలను పరిశీలించారు.

ఒక్క కడప [illegible] ఎండిపోయి [illegible] ప్రజలపాటు తన మనస్సును కలచి వేసాయనీ: రాయలసీమకు ఏమేరకు సహాయం చెయ్యాలో అంచనా వేసేందుకై కేంద్ర పరిశీలకసంఘ మొకటి త్వరలో రాయలసీమకు రాబోతోందని కూడా శ్రీ ప్రసాద్ వెల్లడించారు.

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ ప్రాధాన్యం

ప్రావ్దాలో ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ నాయకుడు జాక్వెస్ డూక్లో వ్యాసం

మాస్కో, సెప్టెంబరు 12

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత గూర్చి నవంబరులో జరుగనున్న ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ ప్రాధాన్యత గూర్చి ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ నాయకుడు జాక్వెస్ డూక్లో వ్రాసిన ఒక వ్యాసాన్ని ప్రావ్దా నేడు ప్రచురించింది.

జెకోస్లోవేకియాలో వార్సా రాజ్యాల జోక్యం తరువాత ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ మహాసభగూర్చి ప్రస్తావించటంకూడా ఇదే ప్రథమం.

అనుకున్న ప్రకారం కమ్యూనిస్టుపార్టీల మహాసభ జరగాలని ఫ్రెంచి, సోవియట్ కమ్యూనిస్టుపార్టీలు గాఢంగా కోరుతున్నాయని ఈ ప్రకటనవల్ల వ్యక్తమవుతున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

జెకోస్లోవేకియాలో సోవియట్ సైనికుల పట్ల ప్రజలు స్నేహభావం వెల్లడిస్తున్నట్లు బ్రాటిస్లావానుండి తన విలేకరి పంపిన వార్తను ప్రావ్దా ప్రచురించింది.

సోవియట్ సైనికులను ప్రతిరోజూ ప్రజలు తమ ఇండ్లకు ఆహ్వానిస్తున్నారనీ. వారికి మంచి వంటకాలను పెడుతున్నారనీ. వారితో కలిసి పాటలు పాడుతున్నారనీ, నృత్యాలు చేస్తున్నారనీ ఈ విలేకరి తెలియ జేశారు.

జెకోస్లోవేకియాలో ఇంకా కొన్ని పత్రికలలో వస్తున్న సోవియట్ వ్యతిరేక వ్యాసాలను విమర్శిస్తూ ఒక సోవియట్ పత్రిక "సోవియట్‌స్కాయా రోస్సియా" వ్యాసం ప్రచురించింది.

ఇటువంటి వ్యాసాలు సామ్రాజ్యవాద, అభివృద్ధినిరోధక శక్తులకే ఉపయోగపడుతాయని "రోస్సియా" హెచ్చరించింది.

యజమానులకుతొత్తు పత్రికోద్యోగుల యూనియన్ కార్యదర్శి ఖండన

బొంబాయి, సెప్టెంబరు 12

వార్తా పత్రికా సంస్థల్లో నేడు జరుగుతున్నసమ్మె 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికలోని పనివారి వర్గీకరణకోసం జరుగుతోందన్న వార్తాపత్రికల యజమానులు చేస్తున్న ప్రచారం సత్యదూరమనీ, అది ఒక సంస్థలోని కార్మికులకూ మరొక సంస్థలోని కార్మికులకూ మధ్య కలతలు రేపటానికి, గందరగోళం సృష్టించటానికి ఉద్దేశించిన జిత్తులమారి దుష్ప్రచారం మాత్రమేనని అఖిల భారత వార్తా పత్రికల ఉద్యోగుల ఫెడరేషను కార్యదర్శి శ్రీ మదన్ పత్సన్ నేడిక్కడ చెప్పారు.

వార్తా పత్రికా యజమానుల ఈ ఎత్తుగడలు కొనసాగవనీ, తమ కోర్కెలు నెరవేరేటంతవరకు ఉద్యోగులు సమ్మెను కొనసాగించి తీరుతారనీ కూడా ఆయన ప్రకటించారు.

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన సంప్రదింపుల సందర్భంగా యజమానులు ఉద్యోగుల వర్గీకరణ విషయమై మరో పేచీ పెట్టారనీ. వర్గీకరణవలన ఉద్యోగులకు చేకూరగల ప్రయోజనాన్ని సైతం సున్న చేయడమే వారి ఆ ప్రయత్న ప్రయోజనమనీ ఆయన వెల్లడించారు.

బెంగుళూరులో ఫుట్‌పాత్ వ్యాపారుల ప్రదర్శన

బెంగుళూరు, సెప్టెంబరు 11

నేడిక్కడ మైసూరు శాసనసభవరకు రోడ్డుపక్కన వ్యాపారం చేసుకొనే ఫుట్‌పాత్ వ్యాపారస్తులు 2 వేలమంది తమ డిమాండ్లతో పెద్ద ప్రదర్శన జరిపారు.

వీరు మైసూరు ముఖ్యమంత్రికి ఒక మెమోరాండాన్ని సమర్పించారు.

ఫుట్‌పాత్ వ్యాపారాన్ని క్రమబద్ధం చేయాలని, ట్రాఫిక్ పోలీసులు పాల్పడుతున్న దౌర్జన్యానికి స్వస్తిచెప్పాలని, కార్పొరేషను లోని అవినీతి అధికారులను శిక్షించాలని ఆ మెమోరాండంలో కోరారు.

20 రోజుల లోపల తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు.

దొంగ బంగారాన్ని పంపిణీ చేసుకున్న పోలీసుల సస్పెండు

ఢిల్లీలో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో ఒక స్త్రీనుంచి దొంగ బంగారాన్ని స్వాధీనం చేసుకుని ఆమెను వదలివేసి, ఆ దొంగ బంగారాన్ని పంచుకున్న 6 గురు రైల్వే పోలీసులను గత ఆదివారంనాడు సస్పెండు చేసినట్లు నేడు తెలియవచ్చింది.

దొంగ బంగారాన్ని స్వాధీనం చేసుకున్న విషయాన్ని పై అధికారులకు తెలియచేయ లేదని రైల్వే పోలీసు సూపరింటెండెంటు తెలియజేశారు.

విదేశీ ముద్రలున్న 27 బంగారపు బిస్కట్లను పోలీసులు స్వాధీనం చేసుకుని పంపిణీ చేసుకున్నారని. ఆ బంగారం విలువ రు.60 వేలని తెలిపారు.

పఖ్తూనిస్థాన్‌లో పాక్ అధికారుల దురాగతాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

పాకిస్తాన్‌లోని పఖ్తూనిస్థాన్ ప్రాంతంలో పాకిస్తాన్ అధికారులు కిరాతక కృత్యాలు జరుపుతున్నట్లు అఫ్ఘనిస్థాన్ రేడియో నేడు వెల్లడించింది.

అఫ్ఘనిస్థాన్ రేడియో ప్రకటనను ఆకాశ వాణి మానిటర్ చేసింది.

బెలూచిస్థాన్ గ్రామాలపైనా, పట్టణాలపైనా ఫిరంగిదాడులు, బాంబుదాడులు జరుగు తున్నట్లు ఈ రేడియో వివరించింది.

5 వందల మంది పఖ్తూన్లు అరెస్టుచేయ బడి పఖ్తూనిస్థాన్ బయట గల జైళ్ళకు పంపించబడ్డారు.

తలసరి ఆదాయం దృష్ట్యా 6 రాష్ట్రాల అధ్వాన్నస్థితి

జాతీయాభివృద్ధి మండలి అధ్యయన సంఘం వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

భారతదేశంలో ఆరు రాష్ట్రాల 'తలసరి ఆదాయం' జాతీయ 'సరాసరి ఆదాయం' కన్నా తక్కువగా ఉందని జాతీయ అభివృద్ధి మండలి కమిటీకి ప్రణాళికా సంఘం జరిపిన అధ్యయనంలో వెల్లడైంది.

ఈ రాష్ట్రాలు బీహార్, రాజస్థాన్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళలు.

తలసరి ఆదాయంలో అతి హెచ్చు పంజాబ్‌ది. అతితక్కువ బీహార్‌ది. జాతీయ సరాసరి ఆదాయంకన్నా పంజాబ్, మహారాష్ట్ర, గుజరాత్, హర్యానా, పశ్చిమబెంగాల్, ఆంధ్ర, మైసూర్, మద్రాసు రాష్ట్రాల తలసరిఆదాయం (వరుసగా) హెచ్చుగా వుంది.

నాల్గవ ప్రణాళికలో రాష్ట్రాలకు కేంద్ర సహాయాన్ని పంపిణీ చేసేందుకు దానిని కూడా ప్రాతిపదికగా చేసుకొనేందుకుగాను ప్రణాళికా సంఘం ఈ అధ్యయనాన్ని జరిపింది.

కేంద్ర ప్రణాళికా సహాయాన్ని జనాభా, పన్నుల సేకరణ శక్తి, ఇరిగేషన్ పథకాల కొనసాగింపు, వ్యక్తిగతంగా రాష్ట్రాల అవసరాలతో పాటుగా తలసరి ఆదాయానికి కూడా ప్రాధాన్యత నివ్వాలని అభివృద్ధి మండలి కమిటీ యింతకు పూర్వమే అంగీకరించింది.

రాష్ట్రాలకు వ్యక్తిగత అవసరాలకు ఆమోదించిన అనంతరం మిగిలిన నిధుల్లో 20 శాతాన్ని రాష్ట్రాల తలసరి ఆదాయం ప్రాతిపదికగా పంపిణీ చేయాలని ప్రణాళికా సంఘం ప్రతిపాదించింది. హెచ్చు తలసరి ఆదాయంగల రాష్ట్రాలకు తక్కువ సహాయం, తక్కువ ఆదాయంగల రాష్ట్రాలకు హెచ్చుగాను సహాయం అందుతుంది.

ప్రాంతీయ అసమానతలను తగ్గించేందుకు తలసరి ఆదాయానికికూడా ప్రాధాన్యత నివ్వాలని నిర్ణయించబడింది.

పన్నుల సేకరణ శక్తి కూడా తలసరి ఆదాయం ప్రాతిపదికగానే నిర్ణయించబడును.

ఈ అధ్యయనం 1964 - 65 సంవత్సరానికి సంబంధించి చేయబడింది. ఆ కాలం సాధారణ పరిస్థితులలో వుందని పరిగణించబడుతూంది. అప్పుడు సరాసరి తలసరి ఆదాయం 433 రూపాయలు.

కమిషన్ రాష్ట్రాలవారీగా నిర్ణయించిన తలసరి ఆదాయాల వివరాలు రూపాయలలో ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

పంజాబ్ 619, మహారాష్ట్ర 529, గుజరాత్ 523, హర్యానా 513, పశ్చిమ బెంగాల్ 495, ఆంధ్రప్రదేశ్ 438, మైసూరు 441, మద్రాసు 430, కేరళ 391, మధ్యప్రదేశ్ 378, ఉత్తర ప్రదేశ్ 374, ఒరిస్సా 383, రాజస్థాన్ 365, బీహార్ 292. రూపాయలు

సభలు–సమావేశాలు

శ్రీ నటరాజ కళాసమితి (రిజిస్టర్డ్) విజయవాడవారి సెప్టెంబరు 15 వ తారీఖు సాయంకాలం 6.30 గంటలకు "భరం" అను నాటకం విజయవాడలోని కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్సు అసోసియేషన్ హాలులో ప్రదర్శించబడుతుంది.

• • •

చిత్తూరుజిల్లా గ్రామస్థాయీ కార్యకర్తల గ్రామసేవకుల సంఘ సర్వసభ్య సమావేశం సెప్టెంబరు 16 వ తేదీ కాళహస్తిలో సాయంత్రం 2 గంటలకు జరుగుతుంది. రాష్ట్రసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ మాధవరెడ్డి సమావేశంలో పాల్గొంటారు.

• • •

అనంతపురంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం కొత్తచెరువులో సెప్టెంబరు 16, 17 తేదీలలో జరుగుతుంది.

జిల్లా కౌన్సిల్ సమావేశం సెప్టెంబరు 15 న కొత్తచెరువులో జరుగుతుంది. సభ్యులు ఉదయం 10 గంటలకే రావాలి.

• • •

గుంటూరు సాహితీ సదస్సు సమావేశం సెప్టెంబరు 15 సాయంత్రం 4.30 గంటలకు గుంటూరు పదారువారి వీధిలోని శ్రీ సరాల కోటయ్య యింట్లో జరుగుతుంది.

• • •

విజయవాడ లాంబ్రెట్టాక్లబ్ సమావేశం విజయవాడ రంగయ్యప్పారావు వీధిలో శ్రీ యస్. యం. అబ్దుల్ హక్ (అధ్యక్షు) ఆవరణలో సెప్టెంబరు 15 ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

వార్సా సంధినుంచి ఆల్బేనియా నిష్క్రమణ

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 12

వార్సా సంధి నుండి ఆల్బేనియా వైదొలగుతున్నదని ప్రధాని మెహమెత్ షెహూ ప్రకటించారని టిరానారేడియో నేడు ప్రసారం చేసింది.

"సోవియట్ రివిజనిస్టుల" నుండి దురాక్రమణ సంభవించితే, 70 కోట్ల ప్రజలు గల మిత్రదేశమైన చైనాపై ఆల్బేనియా ఆధారపడగలదని ఆయన అన్నారు.

తూర్పు బెంగాల్ కళాశాలాధ్యాపకుల నిరసన సమ్మె

కలకత్తా, సెప్టెంబరు 12

ఒకేరకం జీతాలు ఇవ్వాలన్న డిమాండ్‌తోపాటు తమ యితర డిమాండ్లను ప్రభుత్వం తీర్చనందుకుగాను నిరసనగా కలకత్తాలోను, పరిసరాల్లోను గల అండర్. గ్రాడ్యుయేట్ కళాశాలాధ్యాపకులు నేడిక్కడ కళాశాలలకు హాజరవడం మాని వేశారు.

సవరణ

విశాలాంధ్ర 13వ తారీఖు సంచిక 3వ పేజీలో 4వ కాలంలో "కరువు నివారణకు 37 కోట్లు అవసరం" అన్న హెడ్డింగులో గాని, లోపల మేటరులోని 7 కోట్లను అలా తప్పు దొర్లినందుకు విచారిస్తున్నాము, 7 కోట్లు అని చదువుకోవలెనని ప్రార్థన.

—సం

ఏజెన్సీ మార్పు

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోలోగడ మా విశాలాంధ్ర, ప్రతికలకు ఉన్న ఏజంటు శ్రీ కె. రాధాకృష్ణారావు స్థానే శ్రీ వి. సత్యనారాయణను నియమించటమైనది.

—మేనేజరు, విశాలాంధ్ర

పాలసీ పోయినది

ఫారం నెం. 3755

లైఫ్‌ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ చట్టం. 1956 చే ఏర్పాటు కాబడినది)

మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు

I. H. O. Unit

శ్రీ కొత్తపల్లి వెంకట సుబ్బారావుగారి జీవితముపై యల్. ఐ. సి. వారిచే జారీ చేయబడిన పాలసీ నెం 14830398 పోయినదని తెలియవచ్చినది. ఈ ప్రకటన తేదీ లగాయతు నెల రోజులలోపు మా కెట్టి ఆక్షేపణలు రానిచో నకలు బాండు చెల్లించబడుతుందని తెలియజేయడమైనది.

మచిలీపట్నం
తేదీ 3.9.68 } సం. ఎం. రామారావు
డివిజనల్ మేనేజరు

సన్‌లైట్ వల్ల ప్రతిమాటూ మీ బట్టలు అతికాంతిగా ఉతుకబడును

సన్‌లైట్ సబ్బును వాడండి, మరి మీరు చూసేదేమనగా...అదిసరియైన కాంతిగా ఉతుకుతుంది. సన్‌లైట్ సబ్బువల్ల సులభంగా, ఉతుకుతుండగా మీ బట్టలు అతి కాంతిగా వుంటాయి! సన్‌లైట్ సబ్బును కొద్దిగా రుద్దితే చాలు! ముద్దలుకొలదీ నురగ వస్తుంది, ఆ నురగయే మీ బట్టలను ఎంతోశుభ్రంగాను...ఎంతో కాంతిగాను వుంచుతుంది. మీ బట్టలు అన్నిటినీ సన్‌లైట్ సబ్బుతో ఉతకండి.

మీరు రోజూ ఉపయోగించే బట్టలను సన్‌లైట్‌తో ఉతకండి

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

పరిశుద్ధమైన,
మంచి తరమైన,
ఆయుర్వేద, సిద్ధ,
యునాని ఔషధములకు
ఇంకాప్స్ నమ్మకమైనది.

IMPCOPS

దొరుకు స్థలము: ది ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్,
కో ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ లిమిటెడ్,
లాట్టిస్ బ్రిడ్జ్ రోడ్, అడయార్, మద్రాస్-20

రీజనల్ ఆఫీస్: తాడేపల్లిపోర్టు, గుంటూరు డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్

సేల్స్ డిపోలు: 20/320A, పెద్దిబొట్లవారి స్ట్రీటు, గవర్నర్‌పేట, విజయవాడ-2 ఫోన్ నం. 6285 ▣ 10, మైత్రి హాస్టల్ బిల్డింగ్స్, వీరవాన్‌కర్ రోడు, హైదరాబాదు-27 ▣ 27 కాశీ విశ్వేశ్వరన్ టెంపిల్ స్ట్రీట్, సుల్తాన్‌పేట, బెంగుళూరు-2. (మైసూరు స్టేట్) ▣ 48, నార్త్ మాసి స్ట్రీటు, మధురై P.O. ▣ 4/188, మౌంట్ రోడ్, మద్రాస్-2 ఫోన్. నం. 86520

IMP-576M TEL

మద్రాసులోని "కామధేను" వద్దను
మరియు
ప్రముఖ మందుల వ్యాపారుల వద్ద కూడా దొరకును
ఈ సంవత్సరము ఇంకాప్స్ యొక్క ఇరవై ఐదవ వార్షిక సేవ.

గాడ్కర్ లేఖకు వక్రభాష్యం

హెచ్. యమ్. యస్. నాయకుని ఖండన

బొంబాయి, సెప్టెంబరు 11

ప్రధాన మంత్రికి జాతీయ లేబర్ కమిషన్ అధ్యక్షులు శ్రీ గజేంద్రగాడ్కర్ వ్రాసిన లేఖకు వక్రభాష్యం చెప్పి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్ని గందరగోళ పర్చటానికి ప్రభుత్వం పూనుకోవటం శోచనీయమని హెచ్. యమ్. యస్. నాయకుడు శ్రీ మహావీర్ త్యాగి నేడిక్కడ అన్నారు. శ్రీ త్యాగి జాతీయ లేబర్ కమిషన్‌లో సభ్యులు.

ఆయన ప్రకటనలో యిలా వుంది:

శ్రీ గజేంద్రగాడ్కర్ ప్రధానికి వ్రాసిన లేఖను నేను చూశాను. ఆ లేఖను ఏవిధంగా పరిశీలించినా దానికి ప్రస్తుత ఉద్యోగుల సమ్మెకు, ప్రభుత్వానికి మధ్య తలెత్తిన వివాదానికి గల సంబంధం ఏమిటో కనిపించదు. అటువంటి ఉద్యోగులను కల్గివున్న కేంద్ర ప్రభుత్వము కూడా ఒక రకంగా యజమాని లాంటిది గనుక, ఆ దృష్టితో గాడ్కర్ ప్రధానికి ఈ లేఖ వ్రాశారు. కమిషన్ పరిశీలనాంశాల కేంద్ర ఉద్యోగులను కూడా సంబంధించివున్నవని గమనించి ఆ లేఖ వ్రాయబడింది.

1968 అక్టోబరు 15వ తేదీలోగా ప్రభుత్వం తన మెమొరాండాన్ని కమిషన్‌కు యివ్వాలని శ్రీ గాడ్కర్ తన లేఖలో కోరారు. కమిషన్ తన నివేదికను తయారు చేసుకోవటానికిగల వ్యవధిని దృష్టిలో వుంచుకొని ఆ లేఖ వ్రాయబడింది. అక్టోబరు 15వ తేదీలోగా ప్రభుత్వం తన మెమొరాండాన్ని యివ్వాలన్న గాడ్కర్ సూచనకు కేంద్ర ఉద్యోగుల కనీస వేతన సమస్యకు సంబంధం లేదు.

జపాన్‌లో విద్యార్థుల ప్రదర్శన

టోక్యో, సెప్టెంబరు 12

విశ్వవిద్యాలయ అజమాయిషీ వర్గంలోని అవినీతికి నిరసనగా నేడు జపాన్‌లోని "నిహాన్" యూనివర్సిటీ విద్యార్థులు 8 వేల మంది బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

అయితే ఈ ప్రదర్శనను నిషేధించి దాదాపు 15 వందల మంది పోలీసులు [illegible] మొత్తంమీద పాల్గొని 83 మంది విద్యార్థులను గాయపరిచారు.

విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో అజమాయిషీ వర్గాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుచున్నారు. దాదాపు 5 మిలియన డాలర్ల నిధులను విశ్వవిద్యాలయ అజమాయిషీ వర్గం దుర్వినియోగం చేసిందని విద్యార్థులు విమర్శించారు.

మధ్యప్రదేశ్ విద్యా మంత్రి రాజీనామాకై డిమాండ్

శాసనసభలో

భోపాల్, సెప్టెంబరు 11

మధ్యప్రదేశ్ [illegible] ప్రాథమిక పాఠశాలల [illegible] కొనుగోలు వ్యవహారం [illegible] జరిగిన [illegible] బాధ్యులైన [illegible] విద్యా మంత్రి [illegible] రాజీనామా చేయాలని శాసనసభలో [illegible] సభ్యులు డిమాండు చేశారు.

అధికార పక్షమైన సంయుక్త విధాయక్ దళ్‌లో భాగస్వామి పార్టీయైన యస్. యస్. పి. లోని సభ్యులు కూడా ఈ డిమాండును బలపరిచారు. [illegible] గుప్తా [illegible] విద్యా [illegible] తీసివేయాలని కొంతమంది కోరారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే యస్. యస్. పి. సభ్యులు [illegible] కల్యాణ్ జైన్ లేచి, విద్యామంత్రి రాజీనామా చేయాలని, కాగితం కొనుగోలు వ్యవహారంపై స్వతంత్ర [illegible] నియమించిన సంఘం నివేదిక ప్రాతిపదికపై ఈ కుంభకోణంతో ఉన్న అధికారులను 24 గంటలలోపు సస్పెండు చేయాలని డిమాండు చేశారు.

ముఖ్యమంత్రి ప్రకటన

తరువాత ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ సింగ్ ఒక ప్రకటన చేస్తూ ఈ విషయమై తాను మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. బి. ఛటర్జీతో మాట్లాడానని, కాగితం కొనుగోలు వ్యవహారంలో దర్యాప్తు చేయటానికి అంగీకరించారని తెలిపారు.

విద్యామంత్రి రాజీనామా చేయాలని డిమాండు చేయటం రాజకీయ ఉద్దేశపూరితమైనదని ఆయన చెప్పారు.

ఈ వ్యవహారంపై రెండు గంటలపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ పైవిధంగా అన్నారు.

దర్యాప్తు ప్రారంభం కాగానే అధికారులను సస్పెండు చేస్తారని కూడా ముఖ్యమంత్రి తెలిపారు.

కేంద్ర దర్యాప్తు సంస్థకు ఈ వ్యవహారాన్ని అప్పగించటానికి తనకు అభ్యంతరం లేదని అన్నారు.



నేడే విడుదల!
ఆంధ్రప్రదేశ్ అంతటా ఉదయం ఆటతో ప్రారంభం
శ్రీగణేశ్ పిక్చర్స్
బంగారుపిచిక
నిర్మాతలు K వెంకట్రామరాజు
N S మూర్తి
కెమెరా కన్నప్ప కూర్పు సంజీవి
పాటలు ఆరుద్ర సంగీతం KV మహాదేవన్ రచన ముళ్ళపూడి వెంకటరమణ
దర్శకుడు బాపు
శ్రీశివిన్స్ విడుదల
ఓనా బంగారుపిచికా! పలుకలేని పంచదార చిలకా! నీ నవ్వులకిస్తే కావాలి వేయి కళ్ళు! నీ ఒంపులతో సొగసూ బాట్టింప్రేలా!!!
బంగారుపిచికని పట్టేస్తా
50,000 కొట్టేస్తా
అబ్బాయిగార్ని పట్టుకు తీరతా! అదినా ఛ్యూటీ!
నేనే పట్టేస్తా! లక్కీ ఛాన్సు నాదే!
నాదే!
ఈయన ఇంటిపట్టు సన్నాసిరాజుగారు
ఆవిడ రాణీ రాజరాజేశ్వరీదేవిగారు
వీరి కుమారుడే బంగారుపిచిక
రాజుగారి సలహామీద
అబ్బాయిగారు రోడ్డెక్కేశారు
అతన్ని వలలో వేసుకోడానికి
ఓ రెండుజడల రాధ బయలు
దేరింది ఎడంవైపు పరిగెడుతున్న
వారుకూడా అబ్బాయిగారి కోసమే!

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ [illegible]. ప్రధాన సంపాదకుడు: [illegible]. ముద్రణ: [illegible] ప్రెస్, విజయవాడ-4.